VISALAANDHRA, VIJAYAWADA PHONE: No. 3 6

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం A 203

సంపుటి 11] విజయవాడ • 18 ఏప్రిల్ 1961 మంగళవారం • [సంచిక 32

క్యూబా రాష్ట్రంపై
విదేశ సైనికదళం దండయాత్ర

న్యూయార్కు, ఏప్రిల్ 17
క్యూబాలోని దక్షిణాదిరాష్ట్రంలో విదేశాన్నుండి ఒక సైనికదళం దండయాత్ర చేసిందనీ, ఉద్ధృతంగా కాల్పులు సాగించుతున్నదనీ నేడు క్యూబా రేడియో ప్రకటించింది

అమ్మకమునకు
ఫెర్గుసన్ డీసిలు ట్రాక్టరు
H P 27 E 1956 మోడల్ కొత్తటైర్లు, కొత్తబ్యాటరీలతోను
ఆస్టిన్ 1948 మోడలు లారీ (డీసిలు)
కొత్తగా రీకండిషన్ చేసిన పెట్రోల్ ఇంజనుకలదిన్నీ సిద్ధముగావున్నవి
వివరములకు
శ్రీ విజయా స్టోర్సు,
మెయిన్‌రోడ్డు — కాకినాడ

ఐక్యప్రజాతంత్రసంఘటనకై పార్టీకార్యదర్శి శ్రీ అజయ్ పిలుపు

కమ్యూనిస్టుపార్టీ మహాసభానంతరం 3 లక్షల మందితో అరుణపతాక జైత్రయాత్ర

2 లక్షల మంది హాజరైన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకుల ప్రసంగాలు

లుముంబానగర్, ఏప్రిల్ 16

నేటి సమస్యల పరిష్కారానికి దేశంలోని అభివృద్ధికాముకులందరూ చేతులుకలిపి ఐక్యంగా కృషిచేయాలనీ, అందుకు ఐక్యప్రజాతంత్ర సంఘటన ఏర్పరచాలని కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించిందని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేడిక్కడ లుముంబానగర్‌లో జరిగిన ఒక గొప్ప బహిరంగసభలో తెలియచేశారు

కమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ జయప్రదంగా ముగిసిన సందర్భంలో ఈ సభ జరిగింది విశాలాంధ్ర అంతటి నుండి వచ్చిన సుమారు 2 లక్షలమంది ప్రజలు హాజరైన ఈ సభకు శాసనసభ ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్య అధ్యక్షత వహించారు.

"దేశమును ప్రేమించుమన్నా" అనే గురజాడ గేయంతో సభ ప్రారంభమైంది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు పార్టీ మహాసభ సందర్భంలో యిక్కడకు వచ్చిన ప్రతినిధులకు, విదేశీ ప్రతినిధులకు, ప్రజలకు స్వాగతం యిచ్చారు సభ ఏర్పాట్లలోలోపాలుంటే మన్నించవలసిందిగా కోరారు విజయవాడ ఎండలను భరించి వివిధ రాష్ట్రప్రతినిధులు, విదేశీ ప్రతినిధులు, ఈ పదిరోజులూ మనతోపాటు కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషమని అన్నారు. ఇప్పటివరకు మహాసభ విరాళాలు రు 8 లక్షల 58 వేలు వసూలైందన్నారు 1955 ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అంటే ద్వేషించిన వారుసైతం ఎంతో ఆదరంతో విరాళాలిచ్చి కష్టనష్టాలను, వ్యాపార యుబ్బందులను గురించి, ప్రభుత్వ విధానాలలోని లోపాలను గురించి అనేక విధాలుగా చెప్పారని శ్రీ రాజేశ్వరరావుగారు అన్నారు విరాళాలిచ్చి న్యాయంకోసం పోరాడవలసిందిగా వీరు చెప్పారనీ, ఇది మా పార్టీ భవిష్యత్తుకు ఎంతో ప్రోత్సాహాన్ని కల్గించుతూందనీ అన్నారు తప్పకుండా అందరియొక్క విశ్వాసాన్ని చూరగొనడానికి ద్విగుణీకృతంగా కృషిచేస్తామని అన్నారు

మహాసభ యేర్పాట్ల విషయంలో వస్తుగ్రహణంలోనూ, కార్యక్రమంచేతనూ వివిధ రూపాలలో సహాయపడిన అన్ని వర్గాలవారికీ, స్థానిక కర్తృబృందానికీ, కళాకారులకూ అభినందనలు తెలిపారు.

అధ్యక్షులు శ్రీ సుందరయ్యగారు, విదేశీ ప్రతినిధివర్గ నాయకులను పువ్వు మాలలతో అలంకరించుతూ సభికులకు పరిచయం చేశారు భారతీయ సాంప్రదాయాను సారంగా జరిగిన త్తరీయాలను బహూకరించారు

తదనంతరం, విదేశప్రతినిధివర్గ నాయకులు ఒక్కొక్కరూ తమతమసందేశాలనుఇచ్చారు పీపుల్సుచైనాలోని వివిధ రాష్ట్రాలలోని, ప్రముఖ నాయకులను శ్రీ సుందరయ్యగారు సభికులకు పరిచయం చేశారు

భారత కమ్యూనిస్టుపార్టీ సంస్థాపకులలో ఒకరైన శ్రీ ముజఫర్ అహమద్ ముందు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ పట్ల ఆంధ్ర ప్రజలుచూపిన ఆదరాభిమానాలను పది రోజులుగా చూశాననీ, చాలా ఆనందం చెందాననీ అన్నారు తెలుగు ప్రజలందరికీ అభివందనాలు తెలియజేశారు

శ్రీ అజయ్ ప్రసంగం

శ్రీ అజయ ఘోష్ తమ ప్రసం

(మిగతా 8 వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి

జూన్ 18వతేదీన సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 16

కేంద్ర కార్యవర్గాన్ని, కార్యదర్శివర్గాన్ని ఎన్నుకోనేందుకు జూన్ 18 వ తేదీ భారత కమ్యూనిస్టుపార్టీ నూతన జాతీయ సమితి సమావేశం కాగలదని నేడు పార్టీ ప్రతినిధి ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

నూతనంగా ఎన్నుకోబడిన పార్టీ జాతీయసమితి సమావేశంలో తిరిగి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన తరువాత శ్రీ అజయఘోష్ శ్రీ భూపేష్ గుప్తతో కలసి పత్రికా ప్రతినిధులు వుండే గదిలోకి వచ్చారు

పార్టీ నూతన రాజకీయ తీర్మానం పదిరోజుల్లో తయారుచేసి ప్రకటించగలనని శ్రీ అజయఘోష్ తెలిపారు

మద్రాసులో శ్రీ సుస్లోవ్

సెంట్రల్ స్టేషన్‌లో ఘన స్వాగతం

మద్రాసు, ఏప్రిల్ 17

విజయవాడలో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభకు హాజరైన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుస్లోవ్ నేడుదయం ఇక్కడికి రైలులోవచ్చారు

సెంట్రల్ స్టేషన్‌లో ఆయనకు మద్రాసు మేయర్ శ్రీ ముత్యస్వామి, స్థానిక కమ్యూనిస్టునాయకులుస్వాగతం యిచ్చారు

సుస్లోవ్‌తోపాటు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ అజయఘోష్, ఇతర రమ్యన్ ప్రతినిధులూ వున్నారు

సెంట్రల్ స్టేషన్ వద్ద అఖిల ట్రేడ్ యూనియన్‌లవారు వారికి ఘన స్వాగతం యిచ్చారు

శ్రీ సుస్లోవ్ ప్రభృతులు ఈ వేళ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెడతారు

కంట్రోలు కమిషన్ ఎన్నిక

లుముంబానగర్, ఏప్రిల్ 16

కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఇంతకాలంఉన్న అయిదుగురిని, తిరిగి కంట్రోల్ కమిషన్ సభ్యులుగా పార్టీమహాసభఎన్నుకున్నది వారిపేర్లు శ్రీ యస్ వి ఘాటే (అధ్యక్షులు), ఉద్దరాజు రామం, బాజా చేరం, అబ్దుల్ హలీం, శ్రీ నారాయణనాయర్

సోకర్నో లండన్ సందర్శన రద్దు

లండన్, ఏప్రిల్ 16

తానుసందర్శించాలనుకున్న నాలుగు ప్రపంచ రాజధాని నగరాలలోనూ లండన్ సందర్శనను రద్దుచేసుకోవాలని ఇండోనేషియా అధ్యక్షులు సోకర్నో నిర్ణయించడం బ్రిటన్‌కు దౌత్యపరిత్యాగపెట్టె అని కన్సర్వేటివ్ పత్రిక "సండే టెలిగ్రాఫ్" విలేకరి నేడు వ్రాశాడు

ప్రఖ్యాత కళాకారుడు శ్రీ జమినీ రాయకి లలితకళా అకాడమీవారు ఆదివారంనాడు సన్మానం చేశారు

విజయవాడనగరంలో కనీవినీ ఎరుగని మహాప్రజా వెల్లువ

లుముంబానగర్ (విజయవాడ), ఏప్రిల్ 16

కమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ నేడిక్కడ జయప్రదంగా ముగిసింది ఈసందర్భంలో విజయవాడలో నేడు ఎన్నడూ కనీ వినీ ఎరుగనంత బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది లుముంబానగర్‌లో సాయంత్రం నాల్గుగంటలకు ప్రారంభమైన ఈ అరుణపతాకాల మహాసముద్రం విజయవాడ నగరాన్నంతనూ ఒక మహావెల్లువవలే ముంచెత్తింది

ఈ పూరేగింపు మొదటిభాగం ఎక్కడ ఉందో, చివరిభాగం ఎక్కడ వుందో తెలుసుకో వీలులేనంత మహా ప్రవాహంవలె ముందుకు సాగింది సుమారు మూడు లక్షలమంది ఈ మహా ప్రదర్శనను నేడు తిలకించారు

కమ్యూనిస్టుపార్టీ అగ్ర నాయకులు శ్రీ సుందరయ్య, శ్రీ జ్యోతిబాసు, శ్రీ రణదివే, శ్రీ జోషీ, శ్రీ నంబూద్రిపాద్, శ్రీ భూపేష్ గుప్త, వివిధ రాష్ట్రాల నాయకులు ప్రత్యేకంగా ట్రాక్టర్ బండ్లపై అమర్చిన కుర్చీలలో ఆసీనులయ్యారు

పార్టీ మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ చంద్రరాజేశ్వరరావుగారు ఈ మహాప్రదర్శనను సంక్షిప్తంగా నడిపించారు

గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన శ్రామికులు, విజయవాడలోని శ్రామికులు, మధ్యతరగతి మహిళలు ఎర్రజండాలు, నినాదాలుపున్న అట్టలుబేరూని పూరేగింపు అగ్రభాగంలో నిలబడ్డారు ఆతరువాత ఆంధ్ర సిమెంటు కంపెనీ కార్మికవాలంటీర్లు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన వాలంటీర్లు, విజయవాడలోని వెంకటేశ్వర బ్యాండు, చిట్టివలస కార్మికులు, వాలంటీర్లు నిలబడ్డారు ఆతరువాత వరుసగా పశ్చిమబెంగాల్, త్రిపుర, మణిపూర్, తమిళనాడు, పంజాబు, హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ప్రతినిధి వర్గాలవారు తమ తమ బ్యానర్లతో నిలబడ్డారు

లుముంబానగర్ దగ్గర పూరేగింపు ప్రారంభమయ్యేసరికే బందరు రోడ్డులో రాఘవయ్య పార్కువరకు జనం క్రిక్కిరిసి పోయారు రవాణా బంద్ అయింది వలంటీర్లు, పోలీసులు ప్రజలను సద్దుబాటు చేస్తుండగా జై జై ధ్వానాలతో పూరేగింపు కదిలింది

స్వతంత్ర భారత్ కూ జై, భారత కమ్యూనిస్టుపార్టీకి జై, కమ్యూనిస్టుపార్టీ మహాసభ వర్ధిల్లాలి, ప్రపంచశాంతి వర్ధిల్లాలి సామ్రాజ్యవాదం నశించాలి నిరాయుధీకరణ జరగాలి, ఐక్య ప్రజాతంత్ర సంఘటన ఏర్పరచాలి, భూసంస్కరణలు అమలు జరపాలి, భారత-సోవియట్ దేశాల విద్యార్థి వర్ధిల్లాలి మున్నగు నినాదాలతో పూరేగింపు సాగింది రేడియో స్టేషన్ రోడ్డువరకు వచ్చేసరికే ఎనుమదన్నర్ల వేలాది ప్రజలతో పూరేగింపు సాగడం అసాధ్యమైపోయింది రోడ్డు కిరువైపులా ఎత్తైయిన ప్రతి ప్రదేశంలో స్త్రీలు, పురుషులు, పిల్లలుకూర్చున్నారు రెండు, మూడు, నాల్గువరసలుగా జనం నిలబడి పూరేగింపును చూచారు పి డబ్ల్యు గ్రౌండ్సు మధ్యకు వచ్చేసరికి

(మిగతా 8 వ పేజీ)

విశారద పరీక్షా ఫలితాలు

[2 వ పేజీలో]

త్యాగాలు చేయటం ఒకరివంతు లాభాలుపొందడంమరొకరివంతు

ఈరకమైన ప్రభుత్వ విధానాలను ఓడించడానికి అంతా ఏకమవ్వాలని విజయవాడసభలో శ్రీ నంబూద్రిపాద్ ఉద్బోధ

విజయవాడ, ఏప్రిల్ 16

"అభివృద్ధి ప్రణాళికల పేరిట దేశంలో సామాన్యులపై పన్నులభారం మితిమీరిపోతున్నది ధనికులు లాభాలపై 'లాభాలు తీస్తున్నారు ప్రజలు రోజు రోజుకు కృంగిపోతున్నారు త్యాగం చేయడం ఒకరివంతూ లాభాలు తీయడం మరొకరివంతుగాఉంది ఈ రకమైన ప్రభుత్వ విధానాలను ఓడించేందుకు అన్నిపార్టీలకు అభిప్రాయాలకు చెందినవారు ఐక్యం కావలసిఉంది" అని కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ నేడు అన్నారు

కమ్యూనిస్టుపార్టీ మహాసభ ముగింపుసందర్భంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ ఆయనింకా ఇలా అన్నారు

ప్రజలు నిత్యం వాడుకొనే వస్తువులపై తన మధ్యేంద్ర ఆర్థికమంత్రి శ్రీ పెంకార్జీ రు 60 కోట్ల వరకు పన్నులు వేశారు ఆయన తెలివితేటలన్నీ ఉపయోగించి ఏ వస్తువునూ వదలివేయకుండా కిరసనాయిలు, అగ్గిపెట్టెలు మున్నగు అన్ని జీవితావసర వస్తువులపైన పన్నులు వేశాడు

"ఆయనకంటే ఘనుడు ఆచంట మల్లన్న" అన్నట్లు, మా రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉన్నాడు. ఆయనే శ్రీ శంకర్ శ్రీ శంకర్ ఈ సంవత్సరం బడ్జెటు ప్రతిపాదనలో అనేకమైన అదనపు పన్నులు వేయడంతోపాటు విద్యాపైనకూడా అమ్మకపు పన్ను విధించాడు శ్రీ శంకర్ వేసిన పన్నులను చూస్తే మా రాష్ట్రమే నయమని అనిపించాడు

కేరళ మిత్రకు ప్రభుత్వంలోని పార్టీలకు చెందినవారు, ఆ పార్టీలను బలపరచే పత్రికలు కూడా విద్యపై అమ్మకపు పన్నును వ్యతిరేకించాయి

శాసనసభలో ఈ పన్నును కమ్యూనిస్టు సభ్యులు తీవ్రంగా ఖండించలేదని కూడా ఆ పార్టీలకు చెందిన శాసన సభ్యులు భావించారు

విద్యపై పన్నును వేయడంతో మారాష్ట్రప్రభుత్వం ఆగలేదు అది భూమిపన్నును రెట్టింపు చేసింది రాష్ట్రమంతటా ఎకరానికి రు 2 లు ఉండే చేసిన్ పన్నును రు 4 లు చేసింది పామాన్య మానవుడ పొట్టకొట్టడానికి మారాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ బస్సుల చార్జీలను కూడా పెంచింది

శ్రీ పెంకార్జీ వేసిన రు 60 కోట్ల పన్నులకు రాష్ట్రప్రభుత్వం పన్నులు

(మిగతా 4 వ పేజీలో)

కృష్ణా, గోదావరీ నదీజలాల పంపిణీ

వచ్చే కొద్దిరోజుల్లోనే నిర్ణయం తీసుకోబడుతుందని లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కృష్ణా,గోదావరీ నదీజలాల పంపకం సమస్యపై తీసుకోవలసిన చర్యలను గురించి వచ్చే కొద్దిరోజుల్లో ఒక నిర్ణయం తీసుకోబడుతుందని నేడు లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ తెలియజేశారు

ఈ నదీజలాలకు సంబంధించిన ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు ఒక ఒడంబడికకు రాకపోతే కేంద్రప్రభుత్వం ఏమిచేయబోతున్నదని ఒక సభ్యుడు ప్రశ్నించగా మంత్రి హాథీ యిలా అన్నారు

తరువాత తీసుకోవలసిన చర్యను గురించి ఒక నిర్ణయం తీసుకోబడుతుంది ఆ నిర్ణయంపట్ల రాష్ట్రాలు తృప్తిపడకపోతే మేమింకా వారితో సంప్రతింపులు జరుపుతాము

ఈ సమస్యను గురించి శ్రీ రామకృష్ణగుప్త, మరొక 12 మంది కలసి ప్రశ్న వేశారు

మరో ప్రశ్నకు ఆయన సమాధానం చెపుతూ నదీజలాల పంపకానికి సూత్రాన్ని యింకా నిర్ణయించలేదన్నారు



లుముంబానగర్ అమరవీరుల ద్వారం వద్ద అసంఖ్యాకంగా చేరిన జనసందోహం



కమ్యూనిస్టుపార్టీ | అరవ మహాసభ జయప్రదంగా ముగిసిన సందర్భంలో విజయవాడ నగర వీధులలో అరుణపతాక జైత్రయాత్ర

ప్లవనామసంవత్సర
వైశాఖ శుద్ధ తదియ ఉ 8-31
కృత్తిక ఉ 7-51

విశాలాంధ్ర

మంగళవారం 18-4-61

ప్రజాతంత్ర సంఘటన

ప్రజాతంత్ర సంఘటన, ఐక్య ప్రజాతంత్ర సంఘటన, జాతీయ ప్రజాతంత్ర సంఘటన-ఈనూతన లక్ష్యాన్ని కమ్యూనిస్టుపార్టీకి, అభ్యుదయశక్తులకు, ప్రజలందరికీ నిర్దేశించిన కమ్యూనిస్టు పార్టీ అరోమహాసభ చరిత్రాత్మకమైనది

కమ్యూనిస్టుపార్టీ చరిత్రలోనే కాదు, భారత ప్రజాతంత్రఉద్యమ చరిత్రలోనే ఇదొక ముందడుగు

గత పదిరోజులుగా, దేశంనలుమూలలనుండి వచ్చిన 400 మంది పైగా ప్రతినిధులు, ప్రజాఉద్యమపురోగతికి అవలంబించవలసిన తక్షణ కార్యక్రమాన్ని గురించి సుదీర్ఘ చర్చలు జరిపారు విదేశ పార్టీలనుండి, ఇదివరకెన్నడూ హాజరుకానంత పెద్ద ప్రతినిధివర్గం ఈమహాసభకు హాజరైంది సోవియటుపార్టీ ప్రథమ కార్యదర్శి నుస్లోవ్‌స్వయంగా సోవియటుప్రతినిధివర్గానికి నాయకత్వం వహించి యీ పదిరోజులు మహాసభకు హాజరుకావటం భారత కమ్యూనిస్టుపార్టీకి, ప్రజాతంత్ర శక్తులకు గర్వకారణం

దేశం మొత్తంమీద లక్షలాది ప్రజలు కమ్యూనిస్టుపార్టీమహాసభ చర్చలను శ్రద్ధతో గత పదిరోజులుగా గమనిస్తున్నారు ప్రత్యేకించి ఆంధ్రదేశంలో నలుమూలలా ప్రజావాహిని ఉవ్వెత్తున కదిలింది విజయవాడ నగరంలో సుమారు 3 లక్షల మంది ప్రజలు పాల్గొన్న ప్రదర్శన, బహిరంగసభ ఇందుకు తార్కాణాలు

కమ్యూనిస్టుపార్టీ విభేదాలతో చీలిపోతుందని వ్యతిరేకవర్గాలు అడేపనిగా గత పదిరోజులుగా ప్రచారం చేశాయి అలా చీలిపోవాలని వారిలో కొందరు ఆశించారు నిజంగానే చీలిపోతుందేమోనని కొందరు మిత్రులు భయపడ్డారు

వ్యతిరేకుల ఆశలు వమ్మైనాయి మిత్రుల అనుమానాలు నివారణమైనాయి ప్రజల ఆకాంక్షలు నెరవేరాయి కమ్యూనిస్టుపార్టీ మరింత ఐక్యంగా, మరింత దృఢంగా, నూతన లక్ష్యంతో పురోగమించడానికి అనువైన నిర్ణయాలను మహాసభ చేసింది కనుకనే అనేకవిధాలుగా ఈ మహాసభ చరిత్రాత్మకమైనది

భారత ప్రజాతంత్ర శక్తుల పురోగతికి నేటి అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులెంతో అనుకూలంగా ఉన్నవి

సోవియట్‌రష్యా నాయకత్వాన సోషలిస్టు వ్యవస్థ నేటి ప్రపంచ రాజకీయాలలో నిర్ణయాత్మకపాత్ర వహిస్తున్నది సోవియటు పౌరుడు గగారిన్ ఇటీవల సాధించిన రోదసీ జైత్రయాత్ర, మానవ విజ్ఞానానికి గల అనంతావకాశాలను, ఈ విజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాలకుపయోగించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెపుతున్నది

స్వాతంత్ర్యసంపాదనానంతరం మన దేశం స్వతంత్ర ఆర్థిక విధానమార్గంలో గణనీయమైన విజయాలు సాధించింది ఈ విజయాలకు గర్వించని భారతీయుడుండడు

అభివృద్ధి జరిగినమాట ఎంత వాస్తవమో, అభివృద్ధి ఫలితాలు ప్రజాసామాన్యానికి దక్కక ధనిక వర్గాలకే లాభిస్తున్నమాటా అంత వాస్తవం ఇందుకు చింతించని భారతీయుడూ వుండడు

ద్వితీయ ప్రణాళికాకాలంలో అభివృద్ధినిరోధక శక్తుల వత్తిడి ఫలితంగా ప్రభుత్వం తన ఆర్థిక విధానంలో నూ,ఆచరణలోనూ మితవాదంవైపు కొంత మొగ్గు చూపింది ఇతర కారణాలతో పాటు, ప్రజాతంత్ర అభ్యుదయ శక్తుల ఐక్యతకూడా ఈఅవాంఛనీయ పరిణామాలకు కారణం

మూడో ప్రణాళికా కాలం ప్రారంభమైంది

ప్రణాళికా పురోగతిని అడ్డగించాలనీ, బ్రిటిష్, అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులను దేశంలోకి ఆహ్వానించి, ఆర్థిక పురోభివృద్ధిని గుత్త పెట్టుబడిదారీ మార్గాన పట్టించాలని దేశంలోని అభివృద్ధినిరోధకశక్తులు,కాంగ్రెసు బయటా, లోపలా ప్రయత్నిస్తున్నాయి మత, కుల ప్రాంతీయ విభేదాలు, దేశఐక్యతకే భంగం కలిగించే విధంగా తలఎత్తుతున్నాయి కాంగ్రెసు ప్రభుత్వం అవలంబించే ఊగిసలాట విధానాలు ఈ దుష్పరిణామాలకు తోడ్పడుతున్నాయి

ఇది దేశాన్నెదుర్కొంటున్న ప్రమాదం

ఈ ప్రమాదాన్ని కాంగ్రెసు పార్టీతోసహా అన్నిపార్టీలకు చెందిన ప్రజాతంత్రవాదులు గుర్తిస్తున్నారు ప్రభుత్వ విధానాలు తామాశించిన సత్ఫలితాలనివ్వటం లేదని సామాన్యకాంగ్రెసువాదులు రోజురోజుకూ గ్రహిస్తున్నారు ప్రజాతంత్ర సంఘటన నిర్మాణానికి గల అవకాశాలివి

జాతీయప్రజాతంత్ర సంఘటన ఏర్పడితే ప్రజాతంత్ర ఉద్యమం ముందుకు సాగటం ఎంత తథ్యమో, అట్టి సంఘటన లేకపోతే, దేశంమొత్తంమీద అభివృద్ధి నిరోధకశక్తులు గూడుకట్టుకుని, జరుగుతున్న పురోగతిని సైతం అడ్డగించటమూ అంతే తథ్యం

ఈచారిత్రకసంధి సమయంలో భారతప్రజ లందరికీ కమ్యూనిస్టుపార్టిఇచ్చే సందేశం ఒకటే; చేసే విజ్ఞప్తి ఒకటే అభ్యుదయాన్ని, పురోగతిని వాంఛించే ప్రజాతంత్ర శక్తులు, వారేపార్టీకి చెందినవారైనప్పటికీ, పార్టీ విభేదాలు విస్మరించి ఐక్యంకావాలి ఐక్యకృషికి ఉపక్రమించాలి ఐక్య సంఘటన నిర్మించాలి

ఇదే ఆరో కమ్యూనిస్టుపార్టీ మహాసభ దేశ ప్రజల ఎదుట ఉంచిన నూతన లక్ష్యం

హిందీ విశారద పరీక్షాఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 17

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారు ఫిబ్రవరిలో జరిపిన విశారద పరీక్షా ఫలితాలు

విశారద పూర్వార్ధ

1 నుండి 04 06 07 09 13 నుండి 15 17 18 22 27 నుండి 29 31 32 35 38 41 44 47 49 50 52 56 59 60 62 63 75 78 82 84 87 98 101 నుండి 04 07 11 13 నుండి 17 20 21 28 నుండి 26 28 నుండి 33 35 నుండి 40 44 45 48 51 53 57 నుండి 60 62 నుండి 64 66 68 69 71 నుండి 73 75 77 78 81 84 88 నుండి 91 94 97 98 204 05 07 నుండి 09 11 12 20 28 32 35 37 38 40 42 నుండి 45 50 51 53 నుండి 57 60 66 73 75 నుండి 77 81 82 84 85 89 90 93 నుండి 99 300 నుండి 09 11 13 14 16 నుండి 26 28 29 32 35 36 38 40 నుండి 43 45 46 48 51 52 54 56 నుండి 60 62 నుండి 66 69 70 72 74 75 77 నుండి 80 84 నుండి 87 89 90 92 94 96 401 నుండి 03 05 06 08 18 నుండి 23 25 28 29 34 37 39 నుండి 41 45 46 51 నుండి 54 56 58 62 నుండి 64 66 నుండి 68 75 79 82 83 86 90 91 93 95 98 99 501 05 నుండి 07 10 11 13 నుండి 20 24 నుండి 26 28 29 35 39 40 42 నుండి 44 48 49 53 54 58 61 62 66 68 69 73 75 76 79 82 85 91 94 601 03 నుండి 06 13 20 21 25 26 28 30 32 నుండి 35 37 నుండి 40 42 45 నుండి 47 49 52 54 56 57 61 నుండి 63 69 71 74 నుండి 77 80 నుండి 82 84 నుండి 86 89 91 94 96 98 700 01 03 నుండి 06 08 నుండి 19 21 నుండి 24 26 27 30 39 నుండి 43 45 నుండి 47 51 నుండి 53 56 60 61 67 68 70 71 76 78 79 82 84 85 89 నుండి 93 95 నుండి 97 99 800 02 నుండి 04 06 నుండి 09 16 నుండి 20 29 నుండి 31 39 50 55 59 67 68 70 నుండి 74 76 నుండి 80 82 84 నుండి 87 89 90 92 నుండి 97 99 903 నుండి 09 11 12 14 16 18 20 22 24 26 28 30 31 33 36 నుండి 38 40 41 46 నుండి 53 55 57 58 60 62 నుండి 66 68 నుండి 73 75 77 నుండి 81 82 85 నుండి 87 89 92 93 98

1001 05 08 నుండి 11 13 నుండి 15 19 20 22 నుండి 34 36 నుండి 41 43 45 నుండి 57 61 62 64 65 68 నుండి 70 72 74 76 80 82 83 85 నుండి 88 90 91 96 నుండి 99 104 నుండి 07 14 నుండి 18 20 21 23 24 28 29 32 నుండి 36 38 నుండి 47 49 నుండి 51 54 నుండి 57 59 61 68 నుండి 66 70 71 74 నుండి 76 79 నుండి 82 85 నుండి 90 94 96 97 202 నుండి 07 09 11 16 18 నుండి 31 34 36 37 41 43 నుండి 47 49 50 56 నుండి 64 66 68 నుండి 70 73 నుండి 75 78 81 నుండి 84 87 నుండి 90 94 95 98 1307 10 11 14 నుండి 16 19 26 28 30 31 40 42 నుండి 48 50 నుండి 55 57 60 నుండి 69 73 నుండి 79 81 84 86 87 91 95 నుండి 97 99 1400 02 నుండి 06 09 12 19 21 24 26 నుండి 29 31 35 నుండి 41 43 44 46 48 నుండి 57 59 62 64 68 70 నుండి 73 75 77 78 82 84 నుండి 88 90 98 99 501 03 07 నుండి 11 13 15 నుండి 17 19 21 నుండి 24 28 29 31 నుండి 34 36 39 నుండి 55 57 59 60 62 నుండి 70 72 నుండి 75 78 నుండి 84 86 89 నుండి 94 99 2301 నుండి 06 09 11 12 14 18 నుండి 22 24 25 28 29 31 32 37 నుండి 39 43 46 47 58 59 62 63 66 71 74 నుండి 76 78 నుండి 81 87 90 నుండి 92 98 99 2401 నుండి 05 08 10 11 15 16 19 22 25 28 32 33 35నుండి 40 44 45 49 52 54 56 నుండి 58 65 68 70 72 75 77 79 80 90 94 95 97 99 2500 01 03 నుండి 05 07 08 10 నుండి 12 16 19 21 25 27 31 33 35 36 38 నుండి 43 45 46 51 నుండి 53 55 57 60 నుండి 62 64 66 నుండి 69 71 నుండి 76 79 82 నుండి 85 89 90 92 94 నుండి 98 2600 03 నుండి 12 15 16 20 నుండి 22 24 నుండి 29 30 32 38 నుండి 43 46 50 51 53 55 నుండి 57 59 62 నుండి 65 67 నుండి 69 72 74 నుండి 76 81 90 1732 1789 2015 2389

ఫలితాలు ఆపివేయబడ్డాయి.

విశారద ఉత్తరార్ధ

1 నుండి 08 13 15 16 22 నుండి 24 26 నుండి 28 30 నుండి 32 33 నుండి 35 37 నుండి 39 41 నుండి 46 52 నుండి 59 61 నుండి 71 73 నుండి 76 80 నుండి 83 85 నుండి 88 90 91 92 94 96 నుండి 99 100 నుండి 05 07 09 నుండి 20 23 24 26 27 29 30 31 32 34 38 నుండి 47 49 51 53 55 57 నుండి 63 65 నుండి 74 76 77 78 79 84 నుండి 90 92 94 నుండి 98 201 02 05 నుండి 14 17 నుండి 24 26 27 28 29 31 నుండి 37 42 43 47 56 57 59 61 నుండి 66 68 70 74 79 80 81 87 నుండి 91 95 96 97 99 300 02 03 05నుండి08 10 నుండి 13 15 నుండి 21 25 30నుండి 37 39 నుండి 50 52 54 55 60 62 నుండి 69 72 75 78 79 81 నుండి 83 85 నుండి 88 90 91 92 94 97 400 02 07 నుండి 21 24 25 30 31 37 41 42 43 44 47 నుండి 52 55 56 61 నుండి 71 73 76 77 78 79 81 నుండి 87 99 502 నుండి 09 11 15 నుండి 24 26 27 30 32 33 36 37 39 40 42 నుండి 50 52 53 55 56 61 62 64 65 66 68 69 73 75 78 నుండి 80 82 84 89 91 నుండి 94 97 602 నుండి 06 08 09 10 12 13 14 16 నుండి 21 24 25 26 30 31 33 35 38 39 40 42 నుండి 45 47 49 నుండి 54 56 59 60 62 నుండి 66 73 74 75 77 నుండి 81 84 85 87 నుండి 92 94 97 98 700 01 07 08 14 16 17 24 26 29 30 33 36 38 నుండి 40 43 44 నుండి 47 51 52 54 నుండి 56 58 63 నుండి 73 75 77 84 85 87 90 95 800 01 03 05 నుండి 08 10 నుండి 15 19 21 నుండి 28 29 నుండి 31 33 35 36 39 45 నుండి 52 54 56 58 నుండి 68 72 73 75 77 నుండి 79 84 87 89 91 నుండి 93 95 97 98 99 900 01 04 05 07 08 11 నుండి 27 29 నుండి 31 33 నుండి 43 44 46 47 49 నుండి 53 57 నుండి 67 71 నుండి 73 78 నుండి 81 83 86 నుండి 90 93 నుండి 99

1001 02 05 నుండి 07 09 11 నుండి 18 18 నుండి 20 22 25 28 నుండి 35 37 నుండి 44 46 నుండి 51 54 నుండి 61 65 నుండి 71 75 నుండి 77 80 నుండి 85 87 నుండి 91 94 నుండి 97 99 1100 01 03 నుండి 05 07 09 నుండి 16 20 నుండి 22 25 నుండి 31 33 35 37 నుండి 39 41 45 నుండి 49 54 55 58 60 నుండి 65 67 69 నుండి 73 75 78 81 నుండి 83 85 నుండి 87 89 నుండి 93 96 97 12 0 నుండి 03 05 07 09 11 12 15 నుండి 17 19 నుండి 21 23 26 27 29 30 32 37 49 51 నుండి 60 65 67 69 70 72 నుండి 75 79 80 82 84 87 నుండి 98 1301 02 05 నుండి 09 12 15 18 20 23 నుండి 26 32 నుండి 34 36 37 39 40 43 నుండి 46 48 50 నుండి 64 66 నుండి 10 72 74 నుండి 76 78 నుండి 80 82 83 86 87 91 నుండి 97 1401 03 నుండి 05 07 09 నుండి 11 14 16 17 19 23 నుండి 26 29 నుండి 32 34 నుండి 45 49 నుండి 57 62 నుండి 64 66 67 69 నుండి 74 76 78 నుండి 82 84 నుండి 86 88 90 నుండి 99 1500 02 నుండి 04 06 నుండి 12 14 నుండి 20 22 నుండి 27 29 30 32 నుండి 34 37 నుండి 39 41 నుండి 45 47 49 58 నుండి 57 59 60 62 నుండి 65 69 74 నుండి 78 81 నుండి 86 90 92 నుండి 97 99 1600 నుండి 03 05 నుండి 13 14 నుండి 16 19 21 నుండి 24 29 నుండి 38 40 నుండి 50 52 54 56 నుండి 58 60 68 78 నుండి 76 78 81 నుండి 90 92 93 95 96 98 1701 నుండి 05 07 09 10 నుండి 13 15 నుండి 17 20 నుండి 27 29 నుండి 33 36 37 39 నుండి 43 48 నుండి 52 54 నుండి 64 66 నుండి 70 73 76 78 నుండి 80 82 నుండి 85 87 నుండి 99 1801 03 నుండి 05 09 10 12 నుండి 19 21 నుండి 27 29 నుండి 42 44 నుండి 46 48 నుండి 50 52 53 56 57 60 నుండి 62 65 66 69 70 72 76 77 79 82 84 నుండి 89 95 నుండి 97 1901 07 నుండి 15 19 నుండి 23 25 నుండి 31 33 నుండి 38 40 నుండి 48 51 నుండి 68 71 నుండి 73 80 82 నుండి 84 87 నుండి 99

2000 నుండి 06 08 10 నుండి 14 16 17 21 133 35 38 నుండి 44 46 నుండి 48 51 నుండి 55 57 నుండి 68 70 72 74 నుండి 76 78 నుండి 83 87 నుండి 96 98 2201 నుండి 03 05 నుండి 10 12 15 16 18 నుండి 21 24 35 39 40 42 46 నుండి 49 51 53 నుండి 55 59 61 62 64 నుండి 68 70 72 74 నుండి 77 79 నుండి 81 85 నుండి 92 98 2300 నుండి 03 05 07 నుండి 15 17 19 నుండి 22 24 నుండి 27 30 34 నుండి 38 40 నుండి 42 45 46 50 నుండి 53 57 58 60 63 64 67 69 73 నుండి 76 88 నుండి 87 89 నుండి 97 99 2400 నుండి 07 09 11 16 నుండి 20 22 24 25 27 30 నుండి 36 39 నుండి 42 47 49 51 53 54 57 నుండి 61 63 నుండి 68 70 నుండి 73 76 నుండి 78 80 81 83 84 86 87 92 98 95 2500 02 07 10 నుండి 14 17 18 20 23 29 31 నుండి 33 36 38 నుండి 40 42 నుండి 45 47 నుండి 51 53 54 56 60 61 63 నుండి 67 70 71 74 76 77 87 88.

పరీక్ష పూర్తిచేసినవారు 77 78 82 193 281 304 632 1218 1322 1342 1447 1450 1461 1875 2421

మాతృక పరీక్షమాత్రమే 79 154 181 182 275 338 529 885 955 1501 1505 1521 1786 2515.

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి. 1242 నుండి 1246 2022 నుండి 2132 2199 ఫలితం ఆపివేయబడ్డది.

అమెరికాలో రవీంద్రుని జయంతి సన్నాహాలు

షికాగో, ఏప్రిల్ 18

ఈ నెల, వచ్చే నెల అమెరికాలో విశేషవ్యాప్తంగా జరుగుతున్న రవీంద్రనాథ్ టాగూర్ శతజయంతి ఉత్సవాలు తనకు గర్వకారణంగా ఉన్నదని పొయట్రీ మేగజైన్ సంపాదకుడు జాన్ ఫ్రెడరిక్ నిమ్స్ అన్నారు

అమెరికాలో ప్రప్రథమంగా టాగూర్ రచనలను ప్రచురించింది తన పత్రికేనని ఆయన చెప్పారు.

ఈ పత్రిక 1912 అక్టోబరులో స్థాపింపబడింది ఆ సంవత్సరమే డిసెంబరులో మూడవ సంచికలోనే రవీంద్రుని గీతాంజలిలోని ఆరు పద్యాలు ఆంగ్లానువాదాన్ని ప్రచురించటం జరిగింది ఆ మరుసటి గీతాంజలి రచనకు రవీంద్రునికి నోబెల్ బహుమతి లభించింది.

అదే (డిసెంబరు) సంచికలో ప్రఖ్యాత అమెరికన్ కవి ఇజ్రాపౌండ్ టాగూర్‌ని గురించి వ్రాసిన ఒక దీర్ఘ వ్యాసం ప్రచురించబడింది. ఆ వ్యాసంలో టాగూర్‌ని-ఆయన రచనలను శ్రీ పౌండ్ శ్లాఘించారు. టాగూర్ అమెరికన్ సాహిత్యవేత్తల దృష్టిని గట్టిగా ఆకర్షించటానికి ఆ వ్యాసం దోహదం చేసింది.

పొయట్రీ మేగజైన్ శాశ్వతసంచికలలోకూడా రవీంద్రుని "కవిత"(1913 జూన్ సంచిక)ను, "లఘుకావ్యాల" (1918 డిసెంబరు సంచిక) వగైరా రచనలు ప్రచురించబడినవి

రవీంద్రుని మరణానంతరం కూడా ఈ పత్రిక ఆయన రచనలపట్ల శ్రద్ధ చూపుతూవచ్చింది పూర్తిగా భారతీయ రచయితలతోసమే వినియోగించిన 1959 జనవరి సంచికలో టాగూర్ రచన "బిలిన్ నాట్ లెట్ యు గో" అనే పద్యం మొదటిపుటలో ప్రచురించబడింది.

పాశ్చాత్య ప్రపంచం రవీంద్రుని ఆశ్వేషించటంలో మా పత్రికతోద్దండలగటం మాకు గర్వకారణంగా ఉన్నది ఆయన రచనలు అశేషం మా పత్రికలో ప్రచురించగలిగినందుకు మా కెంతైనా సంతోషంగా ఉన్నది. అయితే ఆయన కవితకు ఆంగ్లానువాదాలు అసలు దానికి దీటుగా లేకపోవటం విచారకరం ఆంగ్లానువాదాలలో ఒక్కొక్కప్పుడు అర్థమే చెడిపోతున్నది సరైన మాటలు పడటం లేదు లయకూడా చెడుతున్నది

అయితే అనువాది లోపాలు ఉన్నప్పటికీ రవీంద్రుని రచనలలోని ప్రాచ్యవిజ్ఞానం ప్రస్ఫుటంగా కనపడుతున్నది ఇంతవరకూ ఎవరూ ఇంగ్లీషులో ప్రాచ్యవిజ్ఞానాన్ని ఇంతబాగా చిత్రించినవారులేరు. ఆంగ్ల కవితలో భారతీయ వేదాంత సారాన్ని ఆయన మహోత్కృష్టంగా చిత్రించివారు" అన్నారు శ్రీ నిమ్స్ ఒక ఇంటర్వ్యూలో

తన జీవితంలో హెచ్చుకాలాన్ని 'ఇతర భాషల కవితను ఇంగ్లీషులోకి అనువదించటానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో'నే గడిపినట్లు శ్రీ నిమ్స్ చెప్పారు నాటర్‌డామ్ యూనివర్సిటీలో ఆంగ్లభాషాచార్యులుగా పని చేస్తున్న శ్రీ నిమ్స్,పొయట్రీ మేగజైన్ ఎడిటర్ హోదాగా ఐరోపా పర్యటిస్తున్నందువల్ల ఆ పత్రికలో విజిటింగ్ ఎడిటర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు

శ్రీ నిమ్స్ పాంతంగా మూడు సంపుటాలలో స్వీయకవిత వ్రాయుటమేగాక, గ్రీకు నాటకకర్త యూరిపిడెస్ ప్రాచీన గ్రీకు భాషలో రచించిన "యాంఫ్రో మేషి", స్పానిష్‌నుంచి "సెంట్ జాన్ సిలువపద్యాలు" ఇంగ్లీషులోకి అనువదించారు ఇంకా ఫ్రెంచి, జర్మన్, స్పానిష్, పోర్చుగీస్, ఇటాలియన్ భాషల కవితల సంకలన గ్రంథం "బిహోయమ్ ఇట్ సెర్స్" ఎడిట్ చేశారీయన. సంపాదకుడుగానూ, అధ్యాపకుడుగానూ శ్రీ నిమ్స్ ఆసియా సాంస్కృతిక విషయాలలో అమెరికన్లలో శీఘ్రగతిని పెరుగుతున్న ఆసక్తిని అవగాహన చేసుకొన్నవారు

తన డెస్క్‌మీద ఉన్న అమియచక్రవర్తి ఎడిట్ చేసిన "ఎ టాగూర్ రీడర్" అనే సంపుటి సమీక్షను ఈ సందర్భంలో శ్రీ నిమ్స్ చూపించారు ఈ సంపుటిని మాక్‌మిలన్ కంపెనీ న్యూయార్క్‌లో ఏప్రిల్ 17న విడుదల చేస్తుంది ప్రస్తుతం ఇండియానా యూనివర్సిటీలో పట్టభద్ర విద్యార్థి అయిన బెంగుళూరు నివాసి శ్రీ ఎ కె రామానుజం రచించిన కొన్ని పద్యాలు పొయట్రీ మేగజైనులో ప్రచురించటానికి తీసుకోవటం జరిగిందని కూడా శ్రీ నిమ్స్ చెప్పారు. ఈ సంవత్సరంలోనే ఈ పద్యాలను ప్రచురిస్తారు

రవీంద్రనాథ టాగూర్ జీవించి ఉన్నప్పుడు పొయట్రీ మేగజైన్‌కి ఆయన పంపిన వ్యాసప్రతులను, యీ పత్రికతో ఆయనజరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను షికాగో యూనివర్సిటి హారియట్ మన్రో మోడరన్ లైబ్రరీలో భద్రపరిచారు ఈ లైబ్రరీ స్థాపకురాలైన శ్రీమతి పేరునే ఈ లైబ్రరీకి పెట్టారు

'లావోస్‌లో చిక్కులన్నిటికీ అమెరికాదే బాధ్యత

ఆసియా - ఆఫ్రికా సంఘీభావ సమితి సమావేశ తీర్మానం

బాండుంగ్, ఏప్రిల్ 16

లావోస్‌లో చిక్కులన్నింటికీ అమెరికా, థాయిలాండ్ వగైరా దేశాలు కారణమనీ, పోర్చుగల్‌తో తమకున్న దౌత్యసంబంధాలను శాంతి కాముక దేశాలన్నితెగతెంపులు చేసుకోవాలనీ ఇక్కడ సమావేశమవుతున్న ఆసియా-ఆఫ్రికా ప్రజాసంఘీభావ సమితి సమావేశం విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది

అంగోలాలోని పోర్చుగీస్ కలనపాలపట్ల వెంటనే స్వచ్ఛత చెప్పాలన్న తీర్మానంసమితిసమావేశం ఆమోదించిన 28 తీర్మానాలలో ఒకటి సమితి సమావేశం అయిదురోజులుగా సాగుతోంది. నేటితో ముగిసింది.

భారత ఉపఖండంపైనున్న పోర్చుగీస్ కలనలను కూడా విముక్తి చేయాలని సమితి భారత ప్రభుత్వాన్ని కోరింది భారత భూభాగంలో ఈ ప్రాంతాలు విలీనంకావాలన్నకోర్కెను సమితి పూర్తిగా బలపర్చింది

ఆసియా- ఆఫ్రికాలలోని తన కలనలన్నింటికీ బ్రిటిష్ వెంటనేస్వాతంత్ర్యం ప్రకటించాలని మరో తీర్మానంలో వుంది బ్రిటిష్ ఈపనిని నెరవేర్చకపోతే, కామన్వెల్త్‌దేశాలు బ్రిటిష్ కామన్వెల్త్తు నుండి వైదొలగిపోవాలని కోరింది. లావోస్ సమస్యపై 14 దేశాల అంతర్జాతీయ సమావేశం జరగాలని మరో తీర్మానం కోరింది లావోస్‌లో చిక్కులన్నింటికీ అమెరికా, థాయిలాండ్, దక్షిణ వియత్నాం, ఫిలిప్పైన్స్, కొమింటాంగ్ ముఠాలే కారణమని ఆ తీర్మానం నొక్కి చెప్పింది పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాకు దక్కితీరాలని సమితిసమావేశం చెప్పింది కాంగోలోని గిజెంగా ప్రభుత్వాన్ని సమితి బలపర్చింది

లావోస్ సమస్యపై బ్రిటన్‌కు రష్యా ప్రతిసూచనలు

మాస్కో, ఏప్రిల్ 16

లావోస్ సమస్యపై లండన్ బ్రిటన్ ప్రతిపాదించిన సూచనలకు నేటిరాత్రి సోవియట్ యూనియన్ సమాధానం చెప్పింది. లావోస్ సమస్యపై సోవియట్ సూచనలపూర్తిని అందించేందుకై సోవియట్ విదేశాంగశాఖ నేటిరాత్రి మాస్కోలోని బ్రిటిష్‌రాయబారిని పిలిపించింది. ఆ రాయబారి సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోను కలవనున్నారు. బ్రిటిష్ రాయబారి అప్పటికే వాంగోవా విమానాశ్రయంలో లావోస్ చట్టబద్ధ ప్రధాని సౌవన్నా ఫౌమాతో కాన్ఫరెన్సు సంభాషించి వచ్చారు.

సోవియట్ సమాధాన పత్రంలో వివరాలేమిటో తెలియజేయడానికి బ్రిటిష్ రాయబార కార్యాలయ వర్గాల నిరాకరించాయి సోవియట్ సమాధానము ఎన్నికేజీలుండో, బ్రిటిష్ రాయబారికి గ్రోమికో మధ్య ఎంతసేపు సంభాషణలు సాగాయోకూడా తెలుపనిరాకరించారు.

సోవియట్ సమాధాన పత్రాన్ని వెంటనే లండన్‌కు పంపుతున్నామనీ, అక్కడ దాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందనీ ఈ వర్గాలు చెప్పాయి

నెహ్రూతో దలైలామా సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దలైలామా నేటి సాయంత్రం ప్రధాన మంత్రిని కలుసుకొని 90 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు.

వారు సంభాషించుకొన్నప్పుడు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూ, సహాయ కార్యదర్శి శ్రీ కె ఎల్ మెహతా గార్లుకూడా వున్నారు

దలైలామా, తన కార్యదర్శి, దుబాసీల సహాయంతో ప్రధాన మంత్రితో మాట్లాడారు. టిబెట్ నుండి భారతదేశానికి పారిపోయి వచ్చిన కాందిశీకులకు పునరావాసం కల్పించే విషయాలను గురించి ఆయన చర్చించినట్లు తెలుస్తోంది.

ఒరిస్సా కాంగ్రెస్ కీచులాటలు

సమసినట్లు శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఒరిస్సాలో త్వరలో జరుగనున్న మధ్యంతరపు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి గెలిచే అవకాశాలు బాగావున్నాయని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి నే డిక్కడ అన్నారు

ఒరిస్సా కాంగ్రెస్ నాయకులు తమ కీచులాటలుమానుకున్నారని, కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఏకగ్రీవంగా ఆమోదింపబడుతుందనే అనుకుంటున్నానని ఆయన అన్నారు

శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు అతిథులతో చర్చించనున్నారు.

కాంగ్రెస్‌లో విభేదాలుండవచ్చు గాని కాంగ్రెస్‌వాదులంతా ఐక్యంగా వున్నారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. తాను వచ్చేఎన్నికల్లోలోకసభసభ్యుడుగా గాని, పార్లమెంటు సభ్యుడుగాగాని పోటీచేయనని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తిరిగి 18 వ తేదీన ఢిల్లీ వస్తారు

హిందుస్థాన్ షిప్ యార్డులో కార్మికుల పనిబంద్

నౌకా జలప్రవేశ సందర్భంలో సెలవు ఇవ్వని కారణంచే

విశాఖపట్నం, ఏప్రిల్ 17

నిన్న ఆదివారంనాడు "స్టేట్ ఆఫ్ పంజాబ్" నౌక జలప్రవేశం జరిగిన సందర్భంలో మ్యూనేజిమెంటు నేడు సెలవు ఇవ్వనందుకు నిరసనగా హిందూస్థాన్ షిప్‌యార్డు కార్మికులు నేడు పనికి హాజరుకాలేదు

జలప్రవేశం ఆదివారం జరిపినందున ఆ రోజుకు బదులు నేడు మానేజిమెంటు సెలవుప్రకటిస్తుందని కార్మికులు భావించారు కాని అలా జరగనందున కార్మికులు పనులకు హాజరుకాలేదు

పనిరోజులలో జలప్రవేశం జరిగినప్పుడు, జల ప్రవేశం కార్యక్రమం ముగిసిన అనంతరం మిగతా దినమంతా యార్డు మూసివేయబడుతుందనీ, అంచేత అది పూర్తి రోజు సెలవుకాదనీ మానేజిమెంటు వాదిస్తున్నది అంచేత సెలవు దినమైన ఆదివారం నాడు జలప్రవేశం జరిగితే దానికి బదులు మరుసటి దినం సెలవు ఇవ్వకపోవడం పని లేదని చెబుతున్నది

"స్టేట్ ఆఫ్ పంజాబ్"నౌకకు నిన్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ జల ప్రవేశ ప్రారంభోత్సవం చేశారు. (వి. ఫి)

టోకియో, ఏప్రిల్ 17

గత రాత్రి ఒక సొరంగం తవ్వుతుండగా 13 గురు కార్మికులు పనిలోనగనిలో ఊపిరాడకపోయారు. అందులోఒకరిని ప్రస్తుతానికి సజీవంగా బైటికి తీశారు

జీవిత భీమా నిధుల వినియోగం

పార్లమెంటు అంచనాలకమిటీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

పెట్టుబడి పెట్టడానికి అవకాశం వున్న భారత జీవిత కార్పొరేషన్ నిధులన్నింటినీ ప్రభుత్వమే తీసుకోవాలనీ, అప్పుడే భీమా వ్యాపారాన్ని జాతీయం చేసిన లక్ష్యం నెరవేరుతుందనీ పార్లమెంటు అంచనాల కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది

అలా చేయటం యింతకుముందు పార్లమెంటులో చేయబడిన వాగ్దానాలకు అనుగుణంగా వుంటుందనికూడా అన్నారు అంచనాలకమిటీ నివేదిక నేడు లోక్ సభకు సమర్పించబడింది. కమిటీ అధ్యక్షుడైన శ్రీ హెచ్ సి. దాసప్పతన నివేదికను సమర్పించుతూ ఈ నిధులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉపయోగించడం దేశానికీ, ప్రణాళికా కార్యక్రమాలకూ చాల ఉపయోగమన్నారు.

భారతీయ పండితునికి సోవియట్ పండితుల సహాయం

తాష్కెంట్, ఏప్రిల్ 14

"మధ్య ఆసియా రిపబ్లిక్కులు ఏర్పడడం గురించి, సోవియట్ ప్రభుత్వం యొక్క జాతుల విధానం గురించి, డాక్టరేటు పట్టానికై నేను వ్రాస్తున్న పరిశోధనా వ్యాసానికి జరిపినపరిశోధనలలోసోవియట్ పండితులు నాకుచాలా సహాయపడ్డారు" అని న్యూఢిల్లీలోని అంతర్జాతీయ విద్యా విషయాల పాఠశాలఅధ్యాపకుడు శ్రీ ఆర్ వైద్యనాథ్ అన్నారు. ఆయన ఆసుమాసాలు సోవియట్ దేశంలోవుండి, మాస్కో, తాష్కెంట్, స్టాలినాబాద్, సమర్కండ్ గ్రంథాలయాలలోని వివిధ చారిత్రక గ్రంథాలను పరిశీలించారు

"ఈపర్యటన నాపరిశోధనకు ఎన్నో విషయాలు సేకర

రు. 137 కోట్ల ఖర్చుతో రైల్వే తాత్కాలిక ప్రణాళిక

బొంబాయి - విజయవాడల మధ్య వారానికి రెండుసార్లు జనతా ఎక్స్‌ప్రెస్

బొంబాయి, ఏప్రిల్ 16

రు 137 కోట్ల ఖర్చుతో రైల్వేవారు ఒక తాత్కాలిక ప్రణాళికను తయారు చేసినట్లు సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ డి ఆర్ ఖన్నా పత్రికా గోష్ఠిలో చెప్పారు బొంబాయి, విజయవాడలమధ్య జనతా ఎక్స్‌ప్రెస్ నడుపుతామన్నారు

దీని ప్రకారం బొంబాయి - నికింద్రాబాద్‌లమధ్య, హైద్రాబాద్ - మద్రాసుల మధ్య, బొంబాయి - బళ్ళారులమధ్య ప్రతిరోజు ఎక్స్‌ప్రెస్, బొంబాయి - ఢిల్లీలమధ్య వారానికి రెండుసార్లు జనతా ఎక్స్‌ప్రెస్ ప్రవేశపెట్టబడుతుందని తెలియజేశారు. ప్రస్తుతం బొంబాయి మద్రాసుల మధ్య వారానికి మూడుసార్లు నడుస్తున్న జనతా ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ బయలుదేరేటట్లు చేస్తామని, బొంబాయి - విజయవాడల మధ్య వారానికి రెండుసార్లు జనతా ఎక్స్‌ప్రెస్, బొంబాయి-పూనా, బొంబాయి నాగపూర్, ఖండ్వా - కాచెగుడా (మీటర్ గేజ్), నున్మాడ్ - ధోండ్, భుసావల్-జబ్బల్పూర్, ధోండ్ - మన్మాడ్ మీదుగా పూనా - నాగపూర్, బొంబాయి - మన్మాడ్, పూనా - షోలాపూర్, ఇటార్సీ - భోపాల్, ఇటార్సీ - అలహాబాద్, అమరోతి - నాగపూర్, భోపాల్ - ఆగ్రా కంటోన్మెంట్, ధోండ్ - బరస్మతీల మధ్య ఆదనంగా ప్యాసెంజర్ రైళ్లు ప్రవేశపెట్టబడతాయని చెప్పారు.

ఇది తాత్కాలిక పథకం మాత్రమే రైలు పెట్టెలు, ఇంజన్లు తదితరం ఎంత మేరకు లభ్యమవుతాయో అంతవరకు ఇది అమలు జరుగుతుందన్నారు

మొదటి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, బొంబాయి - మద్రాసు ఎక్స్‌ప్రెస్, కలకత్తా-నాగపూర్ మెయిల్, పంజాబ్ మెయిల్‌లలో కొత్త పెట్టెల ప్రవేశపెట్టడలచామన్నారు.

రక్తకన్నీరు నాటకంతో సాంస్కృతికప్రదర్శనల ముగింపు

విజయవాడ, ఏప్రిల్ 15

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ 6వ మహాసభల సందర్భంలో యిక్కడ జింఖానాగ్రౌండ్ మైదానంలో గత పదిరోజులనుంచీ జరుగుచున్న సాంస్కృతిక ప్రదర్శనలు నిన్న రాత్రితో ముగిసినవి

మద్రాసు "రవిఆర్ట్ థియేటర్సు" బృందం, శ్రీ నాగభూషణంగారి దర్శకత్వంతో 'రక్తకన్నీరు' నాటకమును ప్రదర్శించి చేలాది ప్రేక్షకులను ఆనందాబ్ధిలో ముంచివేసింది

పార్టీ మహాసభల పూర్తిగింపుటుత్సవములలో పాల్గొనుటకై రెండురోజుల నుంచీ విజయవాడ పట్టణం చేరుకున్న జన సమూహం విపరీతంగా నిన్నటికే చెరిపి పోయింది వందలకొలది మైళ్ళదూరంనుంచీ ప్రవాహంలా స్త్రీపురుషులు, పిల్లలు, వృద్ధులుకూడా వచ్చి విజయవాడ చేరుకొనుటవల్ల గతరాత్రి సినిమాహాళ్లలో టిక్కెట్లుకూడా దొరకలేదు.

అట్లేరక్తికన్నీరు నాటకంటిక్కెట్లు దొరకని ప్రేక్షకుల కొరకు, వారి కోరికపై నిన్నరాత్రి రెండవదఫా తిరిగి యీ నాటకం ప్రదర్శించక తప్పనదిగాదు చివరకు జనసమూహమును సర్దుబాటు చేయుట వాలంటీర్లకు కష్టసాధ్యమైనది. నాటకంలోని నటీనటులు రెండు దఫాలు కూడా కడు ఘనరీతిన ప్రదర్శించారు

శ్రీ నాగభూషణంగారి దర్శకత్వమూ, పటనా, రవిఆర్ట్ థియేటర్స్ బృందంలోని నటీనటులు సుశిక్షణతో ప్రతిభావంతంగా నటించడం ఈ నాటకం ప్రజలను విపరీతంగా ఆకర్షించడానికి కారణం

ఈ ప్రదర్శనలోని సంగీతమూ, వాద్యములూ, లైట్ ఫోకసింగులూ నాటకమునకు ఒక ప్రత్యేక అలంకరణగా కోభిల్లినవి.

శ్రీ అజయ్ ఘోష్ పిలుపు

(1 వ పేజీ తరువాయి)

గంలో ఇలా అన్నారు

భారత కమ్యూనిస్టుపార్టీ తరపున ఆంధ్ర ప్రజలకు, మహాసభ జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను ఈ మహాసభకు రైతులు, వ్యవసాయ కార్మికులు, వ్యాపారస్థులు మేధావులు ఎంతో సహాయం చేశారు వారంతా కమ్యూనిస్టుపార్టీ తమదిగా భావించటంవలనే సహాయం చేశారు

ఈ మహాసభ జరుగుతున్న పదిరోజులూ పత్రికలలో అనేక వార్తలు వస్తున్నాయి కమ్యూనిస్టుపార్టీలో చీలికలు వచ్చాయని ప్రచారం చేశాయి కమ్యూనిస్టుపార్టీపై బూర్జువా పత్రికలు తీవ్రంగా ప్రచారం చేయటం కొత్తకాదు. ఇక ముందు కూడా చేస్తారు.

నిజమే మాలో అనేక అభిప్రాయ భేదాలు ఉంటాయి. ఆ విభేదాలు ప్రజాసేవ ఎలా చేయాలనే విషయం మీదేగాని పదవులపంపిణీమీదకాదు కార్మిక, కర్షక ప్రయోజనాలకోసం కృషి చేయటమే మా ఆదర్శం. ఈ ఆదర్శంలో మాలో అభిప్రాయభేదాలు లేవు ఎన్నో విషయాలను చర్చించి, ఏకాభిప్రాయానికి వచ్చాం. తమిళనాయకత్వాన్ని ఎన్నుకున్నాం. భారతదేశంలో కార్మిక-కర్షక సమస్యలపై చేస్తున్న కృషిని ద్విగుణీకృతం చేయటానికనిర్ణయాలు చేసుకున్నాము

ఈ మహాసభానంతరం పార్టీ మరింత బలిష్ఠంగా నిలబడింది.

మీరు చూపిన ఆదరణకు ఎంతో ఆనందం కలిగింది కమ్యూనిస్టు కార్యక్రమం ఏమిటి? కమ్యూనిస్టునాయకులు ఎవరు? అని తెలుసుకోవడానికి మందు రెండలకు పైకం లెక్కచేయక వేలకొలదిగా వచ్చారు

ఆంధ్రదేశ రాజకీయాలలో కమ్యూనిస్టుపార్టీ ఎంతో ఘనమైన పాత్ర నిర్వహిస్తున్నదీ మీరు చూపిన ఆదరణే నిదర్శనం.

మీరుచూపిన ఈ ఆదరణకు, మా మీద ఉంచిన బాధ్యతను నెరవేర్చుతామని హామీ యిస్తున్నాను

అనేక సమస్యలపై అనేకసార్లు పార్టీ నాయకులు మీకు వివరించారు

స్వాతంత్ర్యంవచ్చినదగ్గరనుండు సంవత్సరాలు అయింది. కొంత అభివృద్ధిచెందింది దేశ అవసరాలు చూచినప్పుడు, ఈ అభివృద్ధి స్వల్పం. కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం అనివార్యకారణాల వలన ఇలా జరుగుతున్నాయని చెబుతున్నారు కాని మేము దీనిని అంగీకరించం స్వాతంత్ర్యం రాకముందు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తే దేశం ఎంతో ముందుకు పోయేది

వారు చేయవలసినంతే సాధ్యమయ్యేదేగాని అందుకు పూనుకోలేదు భూస్వాములకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేయటానికి పూనుకున్నారు. అందువలన ప్రజలకు మేలు చేయలేకపోయారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడ్డది. కాని కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం అమలుజరపపూనుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంచేసిన వాగ్దానాలను అమలుజరపపూనుకున్నది ప్రజల అవసరాలను తీర్చటానికి తీవ్రకృషి చేసింది కాని కొద్ది కాలమైన తరువాత, కొంతమంది కాంగ్రెస్ వాదులు, ఈప్రభుత్వం ఇంకొంతకాలం కొనసాగనిస్తే, దేశంఅంతా ప్రాకుతుంది కాబట్టి ఉంచకూడదని అనుకున్నారు

ఎన్నో రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. వాటిప్రభావం కేరళపై పడకుండా, కేరళ ప్రభావం దేశంపై పడుతుందని ఎందుకు భయపడటం జరిగింది? రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలద్వారా కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టారు.

ఈరోజు ఒక్క ఒరిస్సా మినహా అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెసు ప్రభుత్వాలు పరిపాలన సాగిస్తున్నాయి. అక్కడ త్వరలోనే ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని రాష్ట్రాలలోనూ వారిలోవారుగుద్దులాడుకుంటున్నారు, ఈవాదు ఆంధ్రలో కాంగ్రెసువాదులు గుద్దులాడుకుంటున్నారు. దీనికికూడా కమ్యూనిస్టులు కారణమా!

చాలామంది కాంగ్రెసువాదులు ఈ స్థితి చూచి చాలా ఆందోళన చెందుతున్నారు.

పూర్వకాలంనుండి కూడా కాంగ్రెస్ వాదుల మధ్య తగవులు కొత్తవికావు. బెంగాల్లో సుభాస్ బోసుకు, నేతాజీ సుప్రతకు మధ్య కక్షలుండేవి. కాని స్వాతంత్ర్య ఆశయం ముందు ఉండటంవలన దేశాన్ని కాంగ్రెసు ముందుకుతీసుకుపోగలిగింది. కాని నేడు ఏ ఆశయం లేకపోయేసరికి, గుద్దులాట ఎక్కువైంది.

మా పార్టీ దేశంలో అనైక్యతకు తావివ్వరాదని నిందలు వేస్తున్నారు. కాని దేశంలో అనైక్యతకు కారణం కాంగ్రెసు. అందుకు ఇటీవల ఘటనలు అనేకం ఉదాహరణలుగా చెప్పవచ్చు.

ఈ రోజున దేశం అభివృద్ధి చెందాలంటే ఒక కార్యక్రమం అవసరం భూసంస్కరణలు అమలు జరపాలని, పెట్టుబడులు, విదేశీ గుత్త పెట్టుబడులను స్వాధీనం చేసుకోవాలని, సంస్థానాధిపతులకు ధరణాలను ఆపి ఆ ధనాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించాలని కోరుతున్నాము. దీనిని అమలుజేయకూడదా?

ఈ మధ్య 60 కోట్ల రూపాయలు అదనపు పన్ను వేశారు దానిలో కొద్ది భాగం పెట్టుబడిదారులపై వేశారు, పేదలపై ఎక్కువ పన్నులువేశారు. పైగా దేశాభివృద్ధికి ఎక్కువ పన్నులు వేయాలని సమర్థిస్తున్నారు విదేశ గుత్త వ్యాపారస్తుల ఆస్తులను స్వాధీనం చేసుకుంటే, దేశంతా ప్రభుత్వం వశమవుతుందని హామీ యిస్తున్నాం

దేశంలో పునర్నిర్మాణాలు జరగాలంటే, భూమి పంపకం జరగాలి, సామాన్య ప్రజల ఆదాయం పెరగాలి అని మేము చెబుతున్నాం. దీనిని సాధించటానికి దేశభక్తులంతా కాంగ్రెస్‌లో ఉన్నా, బయటవున్నా అంతా కలిసికృషి చేస్తే అభివృద్ధి చెందుతుంది ఆంధ్రలోకూడా చాలామందికాంగ్రెసు వారికఉన్న సంగతి మాకు తెలుసు

అన్ని పార్టీలలోనూ దేశభక్తులు ఉన్నారు వీరంతా ఐక్యమైతే, దేశాభివృద్ధి జరుగుతుందని అందరూ గుర్తించాలి. అందుకు కృషిచేయాలని పార్టీ కోరుతోంది.

నేడు ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి దేశభక్తులంతా ఒక కార్యక్రమంపై ఐక్య మవ్వాలి

ఈ ఐక్యత కొరకు మేము పోరాటం సాగిస్తాం అందరూ యీ కార్యక్రమాన్ని బలపర్చుతారనే విశ్వాసం మాకుంది.

కమ్యూనిస్టులు విదేశాలను అనుసరిస్తారని మాపై నిందలు వేస్తున్నారు.

కానిక్కడ చేరిన అసంఖ్యాకమైన ప్రజలే అది వాస్తవంకాదని రుజువు చేస్తున్నారు.

ఈ ప్రత్యక్ష దృష్టాంతం చూడవలసిందిగా కాంగ్రెసువారిని కోరుతున్నాను

మేము విదేశ ఏజెంట్లమని అంటున్నారు. కాని మేము దేశంలోని కార్మిక, కర్షకులకుమాత్రమే ఏజెంట్లం ఇకముందుకూడా ఉంటాం. నీలాపనిందలతో గోబెల్స్ అబద్ధాలతో పార్టీ నాశనం కాదు అని స్పష్టం చేస్తున్నాను

పూర్వం సి. వి. రామస్వామి అయ్యరు తిరువాన్కూర్‌లో కమ్యూనిస్టుపార్టీని నాశనంచేస్తానని చెప్పారు కాని ఆయన రాష్ట్రంలోనే ఆయన కళ్ళముందరే కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది.

పార్టీ తన కృషిద్వారానే దేశంలో తన స్థానాన్ని సంపాదించుకుంది అంతమాత్రంచేత సంతృప్తి చెందటం లేదు ఇంకా పార్టీ కృషిచేస్తుంది.

మన దేశంలో మన యిబ్బందులన్నీ తొలగిపోవాలంటే, దేశంలోని అభివృద్ధి కాముకులంతా చేతులుకలిపి కృషి చేయాల్సి ఉంది

అందుకు విస్తృత ప్రజాతంత్ర సంఘటనను ఏర్పరచాలని నికమ్యూనిస్టుపార్టీ నిశ్చయించింది. ఇటువంటి విస్తృతబలగమే స్వాతంత్ర్య పోరాటకాలంలో బ్రిటిషు వాళ్ళను వెళ్ళగొట్టగల్గాం. ఆటువంటి విస్తృతబలగ నేడు ప్రభుత్వప్రభావితరేఖ కార్యక్రమాలను మార్చగలం.

ఈ పోరాటంలో అందరూ, కాంగ్రెసును బలపర్చేవారు కూడా చేతులు కలపాలని కోరుతున్నాం, అటువంటివిశాలమైన, అందరినీ కలుపుకొచ్చే ప్రజాతంత్ర సంఘటన ఏర్పడితే మనకష్టాలు తీరుతాయనిభావిస్తున్నాం.

సోవియట్ రష్యాలో అన్ని రంగాలలోనూ ఎంతో అభివృద్ధి జరిగింది కొద్ది రోజుల క్రితమే రోదసీయాత్రను జయప్రదం చేసింది. కాని కొన్ని సంవత్సరాలక్రితం ఆదేశం ఎంతో వెనుకబడి ఉంది. కాగా కొద్దికాలంలోనే ప్రపంచంలో మొదటిదేశంగా నిలబడింది.

దీనికి కారణం అక్కడ సోషలిజం స్థాపించుటమే కారణం.

కాబట్టి సోషలిస్టు ప్రభుత్వంలో ఎలాంటి విషయాలు సాధించవచ్చో రుజువైంది.

ఇక ముందుకూడా, సోవియట్ రష్యా అభివృద్ధి సాధించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

మహాసభ జయప్రదం కావటానికి సహాయపడినందుకు మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను.

అభ్యుదయ పథాన సాగాలనే భారత ప్రజల నవచైతన్యం

సోవియట్ పూర్తిగా అర్థంచేసుకుంటున్నదని విజయవాడ బహిరంగసభలో శ్రీ సుస్లోవ్ ఉద్ఘాటన

లుముంబానగర్, ఏప్రిల్ 17

పరిశ్రమలను, వ్యవసాయాన్ని వృద్ధిచేసుకోడానికి, జాతీయ స్వాతంత్ర్యాన్ని పటుతరం చేసుకోడానికి భారత ప్రజానీకంలో వ్యక్తమౌతున్న చైతన్యాన్ని సోవియట్ యూనియన్ పూర్తిగా అర్థం చేసుకుంటున్నదనీ, ఆరో కమ్యూనిస్టు మహాసభ నిర్ణయాలను భారత కమ్యూనిస్టులు హృదయ పూర్వకంగా అమలు జరుపగలరని తాము దృఢంగా విశ్వసిస్తున్నామనీ సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ సుస్లోవ్ గత రాత్రి ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో సౌహార్ద సందేశం ఇస్తూ తెలియ జేశారు

ప్రియమైన కామ్రేడ్సు,

ప్రియమైన భారతీయ మిత్రులారా!

సోవియట్ యూనియన్, తదితర దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులమైన మాకు మీరు మనసారా ఇచ్చిన స్నేహపూర్వకమైన ఘన స్వాగతానికి మా హృదయాలు పులకించాయి.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఆహ్వానాన్ని పురస్కరించుకొని మేము భారత కమ్యూనిస్టుపార్టీ 6 వ మహాసభలో అతిథులుగా పాల్గొనడానికి భారతదేశ మహాప్రజల పట్ల సోవియట్ మహా ప్రజలకుగల ప్రగాఢ సమ్మోదాభావ సౌహార్దతలను వ్యక్తంగా అందజేయటానికి యీ మీ పట్టణానికి వచ్చాము.

మీకు, మీ ద్వారా విజయవాడ శ్రామికజనానికి, కార్మికులకు, పౌరులందరికీ మా స్నేహ భావాలను అందజేస్తున్నాను.

మే మిదివరకే ఢిల్లీ, హైదరాబాద్ నగరాలనూ, మీ పట్టణాన్నీ చూచాము. మేము చూచినది చాలాకొద్దే అయినప్పటికీ తమ జాతీయ స్వాతంత్ర్యాన్ని పటుతరం చేసుకోవడానికీ, భారతీయ పరిశ్రమలను అభివృద్ధి చేసుకోడానికీ, వ్యవసాయోత్పత్తిని హెచ్చించడానికీ, తమ సాంస్కృతిక జీవన ప్రమాణాలను పెంచుకోవడానికీ పోరాడాలనీ, భారత ప్రజానీకం ఎంత ఉన్నత చైతన్యంతో వుందో అర్థం చేసుకోగలిగేటట్లు మేము చూచింది చాలు.

అభ్యుదయ సౌభాగ్యప్రదమైన స్వతంత్రసంతాలాలోకి పురోగమించాలనే భారత ప్రజలవాంఛ సోవియట్ ప్రజానీకానికి బాగా తెలుసు.

కావృతమైనప్పటికీ, విశిష్టచిత్రమైన ఇదే మార్గే మనుసరించాలని లెనిన్ పార్టీ నాయకత్వాన ఒక త్రాటిపై నిలచి సోవియట్ ప్రజలు ఒక మహాకార్యం సాధించారు విదేశ, దేశీయ గుత్తపెట్టుబడిదారులు, భూస్వాములు, ఆధిపత్యం చలాయిస్తున్న రోజుల్లో రష్యా ఎంతో వెనుకబడి దీనావస్థలోవుంది అటువంటి రష్యాను మా ప్రజలు ఒక బలీయమైన రాజ్యంగా మార్చారు వెనుకబడి వుండటమనే పరిస్థితికి స్వస్తిచెప్పారు సోషలిస్టు సమాజాన్ని నిర్మించారు. దేశాన్ని సర్వసౌభాగ్య సమన్వితంచేసి మానవుని సహేతుకమైన సర్వావసరాలను తీర్చగల్గిన కమ్యూనిస్టు వ్యవస్థను నేడు నిర్మిస్తున్నారు

కమ్యూనిస్టు సిద్ధాంతాల మహత్తరమైన శక్తి ఎంతటిదో సోవియట్ ప్రజలు, చైనా ప్రజలు, ఇతర సోషలిస్టుదేశాల ప్రజలు ఆచరణలో వ్యక్తం చేస్తున్నారు. ఈనాడు కమ్యూనిస్టు సిద్ధాంతాల పతాక, మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాల పతాక ఎంత మహోన్నతంగా ఎగురుతున్నదంటే అది ప్రపంచనలమూలలలోనూ దాన్ని దర్శించవచ్చు

"స్పుత్నిక్" అను పేరుగల స్పుత్నిక్‌లో కామ్రేడ్ గగారిన్ రోదసీలో చేసిన జైత్రయాత్ర సోవియట్ విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలకు మహావిజయం ఇది సోషలిస్టువ్యవస్థకే మహావిజయం అభ్యుదయ స్వేచ్ఛా శాంతికాంక్షులు, అభివృద్ధి నిరోధకి, ఛాందస పరపీడనా శక్తులపై సాధించిన విజయం.

సోవియట్ మానవుడు సాధించిన యీ బృహత్తరకార్యం పెట్టుబడిదారీ విధానంకన్నా సోషలిజమే మిన్నయనీ ప్రపంచానికంతా చాటి చెబుతున్నది మధ్యయుగాలలో మాంత్రికులను బెదికి పట్టిచంపడమెంత ఘోరమైనదో యీనాడు కమ్యూనిస్టు వ్యతిరేకత అంత నిగ్గుమాలిన పని అనే విషయం స్పష్టంగా వ్యక్తమైంది

నేడు ప్రపంచ ప్రజల ప్రధాన కర్తవ్యం శాంతి సంరక్షణకు, సంపూర్ణ సమగ్ర నిరాయుధీకరణకు పోరాటం సాగించటమే ప్రపంచయుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాడ్డమే. అయితే సోవియట్ ప్రజలమైన మేము ఎవరినో చూచి భయపడటంలేదు అసలు సంగతి ఏమిటంటే మళ్ళా ప్రపంచయుద్ధమేవస్తే గత ప్రపంచయుద్ధంలో వలె ప్రజలు చనిపోయేది లక్షల సంఖ్యలో కాదు, కోటానుకోట్ల ప్రజలు మసి అయిపోతారు. దేశాలకు దేశాలే స్వతంత్రదేశాలతోసహా సర్వనాశన మౌతాయి. కమ్యూనిస్టులమైన మేము ఇది జరగనివ్వము

అందువల్లనే శాంతి సంరక్షణ అన్ని దేశాల ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన కర్తవ్యం. శాంతికై జరిగే యీ మహోజ్వల పోరాటంలో కోటానుకోట్ల భారతీయులు, యావత్ భారత జాతి సోవియట్ ప్రజలతో చేయి చేయి కలిపి ముందుకు సాగిపోతుందనటంలో మా కెట్టి సందేహమూలేదు.

కామ్రేడ్సు, భారత కమ్యూనిస్టు పార్టీ ఆరవ మహాసభలో మేము అతిథులుగా పాల్గొన్నందుకు మా కెంతో సంతోషంగా వుంది. భారత కమ్యూనిస్టు కార్యకలాపాలలోనూ, వారి జీవితములోనూ ముఖ్యమైన యీ ఘట్టాన్ని స్వయంగా చూచామం. జాతీయ స్వాతంత్ర్యానికి, శాంతికి, ప్రపంచ ప్రజలమధ్య స్నేహం నెలకొనడానికి భారతప్రజలు సాగిస్తున్న పోరాటంలో భారత కమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ ఒక ముఖ్యమైన ఘట్టంగా వుంటుందనడం నిర్వివాదం. భారత కార్మికవర్గం యొక్క, శ్రామిక ప్రజలయొక్క సర్వ ప్రజానీకం ఒక్క శ్రేయస్సుకై యీ 6 వ మహాసభ నిర్ణయాలను మా కామ్రేడ్సుఅయినభారత కమ్యూనిస్టులు జయప్రదంగా అమలు జరుపగలరని నేను హృదయపూర్వకంగా ఆశాంక్షిస్తున్నాను.

ప్రియమిత్రులారా, కొన్ని గంటలలో మేము యీ మీ సుందర నగరాన్ని వదలి మా మాతృభూమికి బయలుదేరుతాం. మీ భాష తెలియకపోయినప్పటికీ మీ కరస్పర్శలద్వారా నేమి, మీ చిరునవ్వులద్వారా నేమి, మీ అభినందనలద్వారా నేమి మాపట్ల మీకుగల ఆదరాభిమానాలను అవగాహన చేసుకొన్నాము

మేమిక్కడికి వచ్చినందుకు మా కెంతో సంతోషంగా వుంది. మీరు మాపట్ల మాపిన అనురాగానికి కృతజ్ఞతా భావంతోనూ, యావత్ భారత ప్రజలపట్ల సంపూర్ణసానుభూతితోనూ నిండిన మా హృదయాలలో కొద్దిభాగం యిక్కడనే వదలుతున్నాము. మేము మాదేశానికి వెళ్ళిన తరువాత మీరు మాపట్ల చూపిన ఆదరాభిమానాలను మా ప్రజలకు తెలియజేస్తాము కామ్రేడ్ గగారిన్‌కు తమ హార్దిక అభినందనాలుఅందజేయవలసిందిగా అనేక మంది భారతీయ మిత్రులు మమ్మల్ని కోరారు ప్రస్తుతం మాస్కోలోవున్న గగారిన్‌కు వారి అభినందనాలను తెలియజేస్తానని వాగ్దానంచేస్తున్నాను. బహుశా గగారిన్ త్వరలో తన సహచరులతోపాటు రోదసీలో భూతన ప్రయాణాలకు సన్నాహాలు చేయనున్నాడనుకుంటాను

—మన ఉభయదేశాల మధ్యగల అవిచ్ఛిన్న స్నేహం చిరస్థాయిగా వుండుగాక!

—ఉజ్జ్వలమైన భారత కమ్యూనిస్టు పార్టీ చిరకాలం వర్ధిల్లుగాక!

—మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంత పతాకచ్ఛాయలక్రింద సాగుతున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ విస్తృత కలకాలం వర్ధిల్లుగాక!

—ప్రియమైన మిత్రులారా, ఇదే మా కృతజ్ఞతాభివందనములు. నమస్తే.

ఇటలీ ప్రతినిధి ప్రసంగం

నిష్కృట ఇటలీ కమ్యూనిస్టుపార్టీ సౌహార్ద ప్రతినిధి ఇలా అన్నారు.

ప్రియమైన సహచరులారా, స్నేహితులారా!

ఇంత బ్రహ్మాండమైన బహిరంగ సభకు హాజరై ఇటలీ కమ్యూనిస్టుల తరపున మీకు మా శుభాకాంక్షలు అందజేయడానికి నేను చాలా సంతోషిస్తున్నాను ఈ శుభాకాంక్షలు ఇటలీ కమ్యూనిస్టుపార్టీ, యంగ్ కమ్యూనిస్టులీగ్ సభ్యులైన 20 లక్షలమంది మా సోదరసోదరీమణులవి. మీరు ఇటలీలో శాంతి, ప్రజాస్వామ్యం, సోషలిజం కొఱకు పనిచేస్తున్నారు, పోరాడుతున్నారు

నేను తిరిగివెళ్ళాక మీ జీవితాన్ని గురించి, మీ ఆశయాలను గురించి, మీ ఉత్సాహాన్ని, మీ పోరాటాలను గురించి మా దేశస్థులకు చెబుతాను.

ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డులో నిర్మించిన లుముంబానగర్‌లో భారతదేశ నలుమూలల నుండి కమ్యూనిస్టు పార్టీ జండాక్రింద కార్మికులు, రైతులు, మధ్యతరగతి, మేధావులు ఎలా సమీకరించబడిండీ చెబుతాను. లుముంబా నగరం శాశ్వతమగుగాక

ఈ సభయొక్క గొప్పతనం,

(మిగతా 1 వ కాలములో)

"నిద్రాణమైన మహాశక్తి మేల్కొన్నది"

భారత కమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ ప్రాధాన్యంపై ఆహ్వాన సంఘాధ్యక్షుని ముగింపు ఉపన్యాసం

లుముంబానగర్, ఏప్రిల్ 16

"1955 నుండి ఆంధ్రదేశం నిద్రిస్తున్న మహాశక్తిగావుంది ఈ మహాసభా, దీనికి ప్రజలిచ్చిన తోడ్పాటూ ఇప్పుడీ మహాశక్తి మేల్కొన్నదని రుజువుచేస్తున్నాయి ఇక ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమం అప్రతిహతంగా సాగిపోగలదని విశ్వసిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ ఆరవ మహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులూ అయిన శ్రీ చండ్రరాజేశ్వరరావుగారు మహాసభకు విచ్చేసిన ప్రతినిధులకు, సౌహార్ద ప్రతినిధులకు అభినందనలు తెలుపుతూ చెప్పారు

ఈ ఆరవ మహాసభ ఫలితంగా ఆంధ్రలో సాంస్కృతిక పునరుజ్జీవనం కలిగిందనీ, ఇందుకు యీ రంగంలో పూర్వంనుండి కృషిచేస్తున్న వారి సహకారం ఎంతగానో తోడ్పడిందనీ చెప్పారు.

ఇంకా ఇలా అన్నారు

"ఈ మహాసభవల్ల రాష్ట్రంలో ఒక వలంటీరుదళం ఏర్పడడానికి ఆరంభం జరిగింది. దీనితో సమీపముందుకు పోగలం

"ఆంధ్ర ప్రజల ఆదరాభిమానాల ఫలితంగా యీ మహాసభకు, విశాలాంధ్ర పత్రికకు, పార్టీకి 8½ లక్షల రూపాయలకు పైగా నిధి వసూలు చేయగలిగాం

"ఆ విధంగా ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ బలం చేకూర్చుకొనడానికి యీ మహాసభ అనేకవిధాలుగా సహాయపడింది. ఇందుకు ప్రతినిధులను మరొకసారి అభినందిస్తున్నాను"

అంతకుపూర్వం పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన శ్రీ అజయఘోష్ మాట్లాడుతూ, యీ మహాసభను ఇంత దిగ్విజయంగా నిర్వహించడానికి సహాయపడిన ఆంధ్రప్రజలకు, వలంటీర్లను, ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీని అభినందించడానికి తెగినన్ని మాటలు దొరకటంలేదని చెప్పారు.

పార్టీలో ప్రజలు చూపుతున్న విశ్వాసానికి అనుగుణంగా ప్రతినిధులు ముందుకు సాగిపోడానికి కృషి చేయాలని ఉద్బోధించారు.

విదేశ సౌహార్ద ప్రతినిధు లిచ్చిన ఉత్తేజకర సందేశాలు చాలా తోడ్పడ్డాయని ప్రధానకార్యదర్శి, వారిని అభినందించినపుడు ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు

ఈ మహాసభలో సోవియట్ సౌహార్ద ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సుస్లోవ్ ఇచ్చిన సందేశం హెచ్చు ఉత్సాహాన్ని ఇచ్చింది.

అంతర్జాతీయ గీతాలాపన, నినాదాలివ్వడంతో భారత కమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ అంతమైంది

ఇండోనేషియాలో ఎనిమిది పార్టీలకు గుర్తింపు

జకార్తా, ఏప్రిల్ 16

ఇండోనేషియాలో ఎనిమిది రాజకీయ పార్టీలను అనుమతిస్తూ అధ్యక్షులు సోకర్నో నేడు ఉత్తర్వులిచ్చారు

ఆఎనిమిదిపార్టీలిని ప్రభుత్వప్రోద్బలంవున్న నేమనల్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ, ముస్లిం మహాదాతుల్ ఉలామా, కాథలిక్ పార్టీ మార్క్సిస్టు పూర్చా (శ్రామిక వర్గ) పార్టీ, ప్రభుత్వం బలపరిచే ఇండోనేషియన్ పార్టీ, ఇండోనేషియా ముస్లిం అసోసియేషన్, ఇండోనేషియా స్వాతంత్ర్య సంరక్షకుల సంఘటన

సోకర్నో ఉత్తర్వును ఇండోనేషియా అధ్యక్షుని అత్యున్నత సలహా సమితి ఉపాధ్యక్షులైన లస్లాన్ అబ్దుల్ గానీ నిన్న ఒక రేడియో ప్రసారంలో చదివారు "పెర్తి ముస్లిం గ్రూపు", క్రిస్టియన్ (ప్రొటెస్టాంట్లు) పార్టీల భవిష్యత్తును గూర్చి తన నిర్ణయాన్ని తను ప్రపంచ యాత్ర ముగించుకుని తిరిగి స్వదేశం చేరుకునేవరకూ వాయిదా వేస్తున్నానని కూడా సోకర్నో చెప్పారు

అరుణపతాక జైత్రయాత్ర

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ అతిథి గృహంనుండి బయలుదేరి బందరువైపు వెడుతున్న ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వారి బృందం మోటారుకార్లు మానవ సముద్రంమధ్యలోచిక్కుకొనిపోయారు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకప్రయత్నం మీద వారికి దారి చేయగల్గారు.

లుముంబానగర్‌వద్ద దేశవ జేలాని ప్రజలుకూడా పూలరేగింపునకు అటూ యిటూ కిటికీ ముందుకు వడబడంలో ఇక రోడ్డులో భారీయే లేకుండా పోయింది పి. డబ్ల్యు. గ్రౌండ్స్‌వద్దకు పూలరేగింపు చేరేసరికి గవర్నరుపేట నుండి, సూర్యారావుపేటనుండి వచ్చే రోడ్లవెంటజనం పరుగులుపెట్టుకుంటూ బందరురోడ్డుచేరారు. వాటర్‌టాంక్సు మ్యూజియంరోడ్డువద్దకు వచ్చేసరికి పూలరేగింపులో విజయవాడ 24 వ వార్డువారు తయారుచేసిన పెద్ద సుత్తీ కొడవలి చిత్రాన్ని చిన్న బండిపై అమర్చి తీసుకొనివచ్చి పూలరేగింపులో నిలిపారు. ఒకఅరుణపతాక ప్రభకూడా వచ్చి కలిసింది.

ఫొటోగ్రాఫరులు, పత్రికా విలేకరులతో ఒక వ్యాన్ ముందువడిచింది. ఊరేగింపును పలుచోట్ల చలనచిత్రంగా కూడా తీశారు. ఊరేగింపు రాచు మోహన్ లైబ్రరీదాటి బస్ స్టాండు

రేడియో

బుధవారం, ఏప్రిల్ 19

శ 1883, చైత్ర 29

విజయవాడ

351 1 మీ [840 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని అధ్యాత్మ రామాయణ కీర్తనలు (హైదరాబాదు), 7-0 తెలుగు వార్తలు; 7-15 హైదరాబాదు, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 మహిళాసమాజం, 1-30 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, 1-50 తెలుగు వార్తలు; 2-0 ప్రసార సమాప్తి

సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 హైదరాబాదు, 7-40 లలిత సంగీతం, 8-0 కవి హృదయం (నాటిక) రచన మండపాక రాజేశ్వరశాస్త్రి, 8-30 ఎ ఐ ఆర్ వాద్యబృందం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు సమర్పణ ఎస్ కృష్ణస్వామి, 9-0 ఆం వా, 9-15 లలితసంగీతం, 9-30 జాతీయ కార్యక్రమం [ఆంగ్లం] (ఢిల్లీ), 9-50 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ (ఎ)

405 4 మీ [740 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు వార్తలు, 7-15 వీణ, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికులకు (విద్య), 1-0 మహిళాసమాజం, 1-30 ఖయాల్ దేశ్, 1-50 తెలుగు వార్తలు, 2-0 కాశ్మీరీ సంగీత్, 2-10 ఉర్దూ వా, 2-20 హైదరాబాదు బి బలె, 2-50 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 ఫుజల్, వాణి, 7-0 తెలుగు వార్తలు, 7-15 హిందీ ప్రసంగం, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామ సంగీతం, 7-45 తృతీయ ప్రణాళిక ఆర్థికాభివృద్ధి జాతీయార్థికాభివృద్ధి - విదేశ సహాయం ఎ నాగరాజ్ ప్రసంగం, 7-55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష, 8-0 నాటిక (విద్య) 8-30 టి ఎన్ రామచంద్రన్ ఆంగ్లప్రసంగము, 8-45 ఖయాల్, 9-0 ఆం వా, 9-15 ఉర్దూ వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-50 భజన్, 10-10 ఖయాల్ భాగ్యశ్రీ, 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ (బి)

49 02 మీ [6120 కిలోహెర్జ్]

ఉదయం 6-30 హైదరాబాదు ఎ బలె, 8-45 ప్రసార సమాప్తి

60 12 మీ [4990 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-30 హైదరాబాదు ఎ బలె, 2 0 వీణ, 2-50 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 హైదరాబాదు బలె, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 హైదరాబాదు ఎ బలె, 9-15 సంగీత నాటక గీతాలు, 9-30 హైదరాబాదు ఎ బలె, 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

211 8 మీ [1420 కిలోహెర్జ్]

ఉదయం 6-55 సుంకరగానం, 7-0 తెలుగు వార్తలు, 7-15 వాద్యగోష్ఠి, 7-30 మద్రాసు ఎ బలె, 8-0 ఆం వా, 8-15 ప్రసార సమాప్తి.

211 8 మీ [1420 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-0 కార్మికులకు (తమిళం), 12-30 ప్రసార సమాప్తి 1-0 కదంబం, 1-30 ఆం వా, 1-40 గీతమంజరి, 1-50 తెలుగు వార్తలు, 2-0 మధుర గీతం, 2-10 ప్రసార సమాప్తి

211 8 మీ [1420 కిలోహెర్జ్]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6-0 ఆం వా, 6-5 మద్రాసు ఎ బలె, 6-15 కార్యక్రమ వివరణ [తమిళం], 6-20 కదంబం, 7-0 తెలుగు వార్తలు, 7-15 బృందగానం, 7-30 రాగవిశ్లేషణం, 7-45 పుస్తక పరిచయము "ఆంధ్ర", 8-0 విజయవాడబలె, 8-30 మద్రాసు ఎ బలె, 9-0 ఆం వా, 9-15 ఆంగ్లమున, 9-25 వాద్య సంగీతం, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 సమాప్తి

ఉండి పంచాయతీ సవరణ

12-4-61 తేదీ యీ పత్రికలో ప్రకటించిన పైపంచాయతీ వారి వేలం నోటీసులో 'ఆర్ యస్ నెం 699/841 లోని' అని వున్నది 'ఆర్ యస్ నెం 699/8 A 1 లోని' అని చదువుకోవలెను

అడ్వాన్సు పొందండి

రు 300/- 600/- లేక 1200/-

రెండు సంవత్సరాలవరకు రోజు 18 50 న పై, ఒక రూపాయి, రెండు రూపాయలు చెల్లించాలి

SUJATA (P) LTD
Qutab Road, DELHI

కన్పడుటలేదు

నా కుమారుడు శివలింగప్రసాద్, వయస్సు 9 సం॥లు అయిదురోజుల నుండి కన్పడుటలేదు 8 వ తరగతి చదువుతున్నాడు తండ్రిపేరు, ఊరు పేరు చెప్పగలడు ఎత్తు 8 అ 6 అం చాయనచాయ జాడ తెలిసిన, లేక అప్పచెప్పిన తగిన బహుమతి యివ్వగలను.

పాలడుగు చలపతిరావు,
పేపకలపూడి (పోస్టు),
తెనాలి తాలూకా

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా పీరవాసరం పంచాయతీ ఈ దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు 25-4-61 తేదీ సాయంకాలము 4 గంటలవరకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే టెండర్లు స్వీకరింపబడును సదరు తేదీ సాయంకాలము 5 గంటలకు టెండర్లు తెరువబడును డిపాజిట్లులేని టెండర్లు నిరాకరింపబడును ఇతర వివరములు ఈ పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును

పనివివరములు

1 మెటలురోడ్లు రిపేరుచేయుటకు ఎస్టిమేటు మొత్తం రు 5850-00, డిపాజిట్టు రు 295-00

2 రిబ్బిషురోడ్లు బాగుచేయుటకు ఎస్టిమేటు మొత్తం రు 8650-00, డిపాజిట్టు రు 185-00

3 రిబ్బిషుబండిని తోలుటకు మనిషితోసహా ఎద్దును 1961-62 వరకూ సప్లయిచేయుటకు డిపాజిట్టు రు 5-00

ఎమ్ డి గణపతిరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు



మిమ్ములను దొంగలనుండి క్రూరమృగముల వారినుండి రక్షించును విహారములందు, యాణములందు, నాటకంలందు ఉపయోగపడును శేలికగా నుండిమిరిమిట్లుగొల్పుకాంతి పెద్దధ్వనితో ఆటోమేటిక్‌గా 8 సార్లుప్రేలి అపాయములనుండి రక్షించును

నెం 777 888 999

ధర రు 6/- 8/- 13/-

25 రౌండ్లు ఉచితం ప్రత్యేకముగా 100 రౌండ్లు రు 3/- లెదర్ కేస్ రు 4/ లైసెన్సు అవసరం లేదు పోస్టేజి రు 2/

ఒకేసారి రెండు రివాల్వర్స్ కొన్నయెడల పోస్టేజీ ఉచితం

AMERICAN TRADERS
1/5 Banaji Street
Fort Bombay-1

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 17

(మధ్యాహ్నం గం 1 వరకు)

బంగారం		
తులిమి పాట్లా	148	0 0
మూస	148	0 0
నవరసు	96	8 0
కెండి 100 తులములు	288	0 0
1 తులము	2	7 0
ధాన్యం (కొత్తవి)		
24 కెంబరు	39	8 0
వంకపన్నాలు	28	4 0
అక్కుర్లు	26	8 0
తునుము	,,	
బియ్యం (కొత్తవి)		
24 కెంబరు	70	0 0
వంకపన్నాలు	66	0 0
అక్కుర్లు	60	0 0
తునుము	,,	
అపరాలు		
మినుములు (100 కే)	46	8 0
కందులు (100 కే)	85/- 89	0 0
నల్లపెసలు [మూగాజీ]	47/- 49	0 0
పచ్చపెసలు ,, 100 కే	47	0 0
శనగలు (శేరవారీ) 100 కే	44	48 0 0
,, (పంజాబీ) 92 కే	40	12 0
ధనియాలు (కొత్తవి) (40 కే)	87	89 0 0
ఉలవలు (100 కే)	86	8 0
ఆముదాలు (75 కే)	50	0 0
పంచదార (ఉయ్యూరు)	110	0 0
కొబ్బరిసూరెదబ్బా 1½ మ	42	0 0
వెల్లుల్లి 10 కే	5 0 0	7 0 0
బెల్లం 11 20 కే	2 14 0	4 8 0
మిర్చి 10 కే (కొత్త)	18/-	20 0 0
నీరుల్లి ,,	1/-	1 8 0
చింతపండు (10 కే)	8 0 0	11 0 0
నువ్వులపూత ,, మ		80 0 0
బగ్గయ్యనేటి 80 కే		84 8 0
కోదాడ 80 కే		84 8 0
పేరుకపన పూత (10 కే		21 6 0
కోడి 160 మ		24 8 0
కొబ్బరికాయలు 1000		228 0 0
సంచులు 100		158 0 0
డిటో పొర్వర్డ		150 0 0
తవుడు 2 వ పట్టు		14 0 0
,, 3 వ పట్టు		15 0 0

రోదసిపై విజయధ్వజమెత్తిన సోవియట్ వినమ్రత

రష్యా విజయం ఇతరదేశాలపై ఆధిపత్యం సాధించడానికి కాదని రష్యా రాయబారి ప్రకటన

హాంకాంగ్, ఏప్రిల్ 16

రోదసిలోకి మానవుణ్ణి పంపించడంలో సోవియట్ యూనియన్ సాధించిన విజయాలు ప్రపంచంలోని ఏ ఒక్క దేశంపైన ఆధిపత్యం సాధించడానికి వినియోగింపబడవనీ, ఈ విజయాలు ప్రపంచంలో సమస్త మానవాళికి లాభదాయకమైనవనీ నేడు పెకింగ్ నగరంలో జరిగిన విజయోత్సవ సన్మానసభలో ప్రసంగిస్తూ చైనాలోని రష్యా రాయబారి ఎస్ వి చెర్వో నెంకో చెప్పారు

ఈవార్తను నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది

సోవియటుయూనియన్ రోదసిలో మరికొత్త, మరిన్ని ప్రధానమయిన యాత్రలు సాగించుమున్నదని కూడా ఆ రాయబారి అన్నారు ఇదే విధంగా విశ్వాంతరాళాన్ని జయించడంలో ఇతర దేశాలు కూడా విజయంసాధించగలవనే తామాశిస్తున్నామని ఆయన అన్నారు

హోమర్షెల్డ్ హర్షం

విరాసు, ఏప్రిల్ 16

ఇటీవల రోదసిపై సోవియట్ సాధించిన విజయాన్ని హర్షిస్తూ తాను సోవియటుకు అభినందన సందేశాన్ని పంపానని విరాసుకార్యదర్శి హోమర్షెల్డ్ నేడు విరాసు సర్వసభ్య సమావేశంలో చెప్పారు ప్రప్రథమ మానవుని రోదసీ యాత్రవల్ల లభించినఅవకాశాలు శాంతి స్థాపనకూ, సమస్త జనావళి ఉపయోగార్థం అంతర్జాతీయ సహకారానికి వినియోగింపబడాలని హోమర్షెల్డ్ విజ్ఞప్తి చేశారు

హోమర్షెల్డ్ తన అభినందన లేఖను విరాసలో సోవియట్ ప్రతినిధివర్గ నాయకులు జోరిన్‌కు అందజేశారు.

స్టీవెన్‌సన్ ఆశాభావం

తరువాత అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ మాట్లాడుతూ, ప్రథమ మానవ రోదసీ యాత్రా విజయం మన ఉపగ్రహంపై మన్న దేశాలన్నింటినీ దగ్గరకు చేర్చవచ్చనే ఆశాభావం వ్యక్తపరచారు విరాసు అంతర్జాతీయ సహకారానికి అనుగుణంగా విశ్వాంతరాళాన్ని శాంతియుత కార్యాలకు వినియోగించడంలోనూ, రోదసి రహస్యాలు తెలుసుకోవడంలోనూ వివిధ దేశాల మధ్య సహకారానికి మనమంతా పూనుకోవాలని ఆయన అన్నారు

తరువాత సోవియట్ ప్రతినిధివర్గ నాయకులు జోరిన్ మాట్లాడుతూ, ఇంతకుముందెన్నడూ విరాసలో ఇంతటి ఉత్సాహోద్రేకతను చూడలేదన్నారు తమ ఘనవిజయాన్ని తమ ఒక్కదేశపు ఆస్తిగానే సోవియట్ ప్రజలు భావించడంలేదని చెప్పారు సర్వమానవజాతి సుఖ, సంక్షేమాలకోసం తమ విజయాన్ని అన్నిదేశాల ప్రజలసేవకోసం తాము వినియోగిస్తామని, ఇది తమకెంతో ఆనందకరమైన విషయమనీ జోరిన్ అన్నారు.

పాక్షికమైన నిరస్త్రీకరణ నిరుపయోగం

శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

బెంగుళూరు, ఏప్రిల్ 16

పరస్పర అవిశ్వాసం నెలకొనియున్న ప్రస్తుత పరిస్థితిలో పాక్షిక నిరాయుధీకరణ వలన ఉపయోగం ఉండదని కేంద్ర రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ కాసువ్వెల్త్ పార్లమెంటరీ సంఘం మైసూరు రాష్ట్రశాఖ సమావేశంలో ఉద్ఘాటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు "పాక్షిక నిరాయుధీకరణవలన తనిఖీ అజమాయిషీలు కష్టపడుతాయి ఒక దేశపు సైనికబలాన్ని కనుగొనడానికి తనిఖీ ఏర్పాటు ఒక మార్గమని వేరొక దేశం భావించవచ్చును

ప్రపంచంలో అగ్రరాజ్యాలైనవన్నీ, అమెరికాలు రెండూ ప్రపంచ నిరాయుధీకరణ సమస్యపైన ఒక అవగాహనకువస్తేగాని మానవజాతి మనుగడకు ముప్పు తప్పదు. నిరాయుధీకరణ విషయంలో ఏదో ఒకటి తాము చేయాలని ఈ రెండు దేశాలూ గత ఆరు మాసాలలో గ్రహించాయి అవిధంగా అవి గ్రహించడం వాటి స్వప్రయోజనాలకు అనుగుణంగానే వుంటుంది

ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లేకనిపించినా, ఆ ప్రశాంతత పెనుతుఫానుకు ముందు ఉండే ప్రశాంతతగా నేను భావిస్తున్నాను

సమూలమైన మార్పులు ఏవీ జరగలేదు దేశాల ఆయుధీకరణ సాగిపోతున్నది వాటిమధ్య ఉండే భయమే ఈ పరిస్థితికి దారితీస్తున్నది. మానవుని శక్తి సామర్థ్యాలు అపారంగా పెరిగాయి ఈరోజున అసాధ్యమైన దేదీ లేదు తమ స్వప్రయోజనాలదృష్ట్యానే దేశాలు ఈ పరిస్థితిని గుర్తిస్తాయని ఆశిస్తున్నాను" అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు

కీర్తిశేషులైన సత్యమూర్తి శిలా విగ్రహాన్ని మదురైలో ఆదివారం నాడు శ్రీ కామరాజ్ ఆవిష్కరించారు

గగారిన్‌కు ఆసియా-ఆఫ్రికా దేశాల దీవెనలు

బాండుంగ్, ఏప్రిల్ 17

ఇక్కడ అయిదురోజులుగా జరుగుతున్న ఆసియా - ఆఫ్రికా ప్రజల సంఘీభావ సమితి సమావేశంలో పాల్గొన్న 58 దేశాల ప్రతినిధులు, ప్రప్రథమంగా రోదసిలోకి మానవుణ్ణి పంపి తిరిగి అతణ్ణి సురక్షితంగా క్రిందకు రప్పించగలిగినందుకు సోవియట్ యూనియన్‌నూ, ఆ సాహస కృత్యానికి తలపడ్డ యూరీ గగారిన్‌నూ అభినందిస్తూ సందేశం పంపాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు

యువజనసంఘం గౌరవనీయుల పట్టికలో గగారిన్

మాస్కో, ఏప్రిల్ 16

రోదసిలోకి మానవుని యాత్రకు మార్గంవేసిన మొట్టమొదటి రోదసి యాత్రికుడు యూరీ గగారిన్ పేరు కమ్యూనిస్టు యువజనసంఘం గౌరవనీయుల పట్టికలో నమోదు చేయబడింది

కమ్యూనిస్టు యువజనసంఘం కేంద్ర కమిటీ చేసిన తీర్మానంలో యిలా ఉన్నది సోవియట్ ప్రజలకు, సోవియట్ విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలకు శాశ్వతమైన కీర్తిని తెచ్చిపెట్టే, చరిత్రలో అసమానమైన విజయాన్ని సాధించి మాతృదేశానికి స్వార్థరహితమైన సేవచేసి, మానవుని రోదసీ యాత్రకు మార్గంవేసిన మొట్టమొదటి రోదసీయాత్రికుడు కామ్రేడ్ యూరీ అలెగ్జియేవిచ్ గగారిన్ పేరు కమ్యూనిస్టు యువజనసంఘం కేంద్ర కమిటీ గౌరవనీయుల పట్టికలో నమోదు చేయబడుతున్నది

"విశ్వకోశ్" తయారీ

హిందీలో విజ్ఞాన సర్వస్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

హిందీలోని విజ్ఞాన సర్వస్వమైన "విశ్వకోశ్"ను తయారు చేయడంలో అనుసరించవలసిన విధానాలను నిర్ణయించి, వాటిని అమలుపరచేందుకు ఒక స్వతంత్ర బోర్డును నెలకొల్పాలని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రతినిధులు, వారణాసి నాగరి ప్రచారిణీ సభవారు ఇటీవల ఇక్కడ సమావేశమై నిశ్చయించారు

ఈ సమావేశానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్ పి నాయక్ అధ్యక్షత వహించారు

క్రొత్తగా నెలకొల్పబోయే బోర్డు అంతకు ముందున్న సలహాసంఘం స్థానే పనిచేస్తుంది

యూరీ గగారిన్ జీవిత సంగ్రహం

మాస్కో, ఏప్రిల్ 15

ప్రపంచానికి ప్రప్రథమ అంతరిక్ష యాత్రికుడు మేజర్ గగారిన్ వయస్సు ఒక సెలక్రితం 27 సంవత్సరాలు ఆయన రష్యన్ సమాఖ్యలోని స్మోలెన్‌స్క్ ప్రాంతంలో గజాట్‌స్క్ జిల్లాలో ఒక సమిష్టి క్షేత్ర వ్యవసాయదారుని కుటుంబంలో 1934 మార్చి 9 వ తేదీన జన్మించాడు

1941 లో ఆయన పాఠశాలలో ప్రవేశించాడు కాని నాజీలదాడివల్ల చదువు మానుకోవలసివచ్చింది

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం గగారిన్ కుటుంబం గజాట్‌స్క్ పట్టణానికి వెళ్లిపోయింది అక్కడ యూరీ తన విద్యాభ్యాసం కొనసాగించాడు 1951 లో ఆయన మాస్కో సమీపంలోగల లుబెర్ట్సీ వృత్తిపాఠశాలలో విద్య పూర్తిచేసుకొని మోల్డర్ అయ్యాడు అదే సమయంలో సాయంత్రపు సెకండరీ పాఠశాలలో విద్యాభ్యాసంకూడా పూర్తి చేసుకున్నాడు ఆ తరువాత యూరీ, ఓల్గా నదీతీరానగల సారటోవ్ నగరంలో ఒక పారిశ్రామిక పాఠశాలలో ప్రవేశించి, 1955లో ఉత్తమశ్రేణిలో పట్టభద్రుడయాడు

సాంకేతిక విద్యాలయ విద్యార్థిగా వుండగా, సారటోవ్ వైమానిక క్లబ్‌లో కొన్ని పాఠాలు నేర్చుకున్న తర్వాత వైమానిక జీవితం ప్రారంభించాడు 1955 లో వైమానిక క్లబ్‌లో కోర్సు పూర్తిగానేర్చుకున్నాక ఆయన ఓరెన్‌బర్గ్‌లోని వైమానిక పాఠశాలలో ప్రవేశించాడు గగారిన్ ఆ పాఠశాలలో పట్టభద్రుడైన 1957 సంవత్సరంనుండీ సోవియట్ వైమానికుడుగా వున్నాడు

కడిచిన ఏడాది యూరీ గగారిన్ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీలో సభ్యుడయ్యారు

ఆయన వివాహితుడు, ఆయన భార్య వాలెంటినా గగారీనా వయస్సు 26 ఏళ్ళు, ఓరన్‌బర్గ్ వైద్య పాఠశాలలో విద్యనభ్యసించి పట్టం పుచ్చుకున్నది

వారికి ఎలీనా, గాల్యాఅనే యిద్దరు కుమార్తెలున్నారు పెద్దపిల్ల వయస్సు 2 ఏళ్ళు, రెండవ కుమార్తె పుట్టి నెల రోజులైంది

గగారిన్ తండ్రి (వయస్సు 59) ఒక వడ్రంగి, తల్లి అన్నా 1903 లో జన్మించింది ఆమె గృహిణిగా వుంది

శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

తోడై సామాన్య ప్రజలపై ఎంతభారం పడిందో మీరు ఊహించుకోవచ్చును అందుకే మా రాష్ట్ర ప్రజలలో అసంతృప్తి పెల్లుబికింది పాలక పార్టీల సభ్యులు కూడా ఈ పన్నుల ప్రతిపాదనలను విమర్శించవలసి వచ్చింది

వచ్చే నాలుగేళ్ళలో మూడవ ప్రణాళికకు వనరులు సంపాదించడంకోసం ప్రజలపై ఇంకెంతో పెద్ద భారాన్ని ప్రభుత్వం మోపబోతున్నది

పన్నులు వేస్తే ధరలుకూడా పెరుగుతాయనే విషయాన్ని గమనించాలి ప్రభుత్వం పరోక్షపు పన్నులను వేయడమే తన విధానంగా అనుసరిస్తున్నది ఈ పరోక్షపు పన్నులవలన జీవితావశ్యక వస్తువుల ధరలు పెరుగుతాయి దేశం మంచికోసమేనన్న పేరుతో ఈ పన్నులను ప్రభుత్వం సమర్థిస్తున్నది కోట్లకొలది డబ్బు ప్రణాళికలకు అవసరం కనుక ప్రజలు త్యాగానికి సిద్ధపడాలని చెప్తున్నారు

కాని త్యాగం చేయగల స్థోమత ఉన్నవారందరూ త్యాగంచేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను కేరళలో భూమి పన్నును రద్దుచేసిన బడ్జెట్టులోనే టీ తోటలపై సూపర్ టాక్సును 55 శాతంనుంచి 45శాతంవరకు తగ్గించారు తోటల యజమానులు చెల్లిస్తున్న పన్నులు ఇప్పటికే అధికంగా వున్నాయని, వారు ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రోత్సాహం ఇవ్వవలసి ఉన్నదని చెప్పి వారి విషయంలో పన్నుల తగ్గింపును ప్రభుత్వం సమర్థించింది

ఎటొచ్చి ఈ వాదనను ప్రభుత్వం మధ్య తరగతి చిన్న రైతుల విషయంలో వర్తింప చేయడం లేదు వారు చెల్లిస్తున్న పన్నులు అధికంగా లేవా? ఉత్పత్తిని అధికం చేయడానికి వారికి మాత్రం ప్రోత్సాహం అక్కర్లేదా? అని ప్రశ్నిస్తున్నాను

వ్యవసాయ పంటల ధరలు పెరిగి లాభాలు వస్తున్నాయనీ వాటిలో కొంతభాగం పన్నులరూపంలో రాబట్టాలనీ ప్రభుత్వం చెప్తుతుంది

సామాన్య మానవుడిపై అధికాధికంగా భారాన్ని వేయడం, ధనికులకు పన్నులమినహాయింపునివ్వడం ప్రభుత్వ విధానమని దానినిబట్టి రుజువు అవుతున్నది భారాన్ని ధనవంతులపై వేయాలనీ, సామాన్య మానవుడికి ఉపశమనం కలిగించాలనీ కమ్యూనిస్టులమైన మేము కోరుతున్నాం ఈ ప్రభుత్వ విధానాన్ని ఎదిరించాలని కోరుతున్నాం

ప్రభుత్వం ఆదాయం పెంచుకొనడానికి సక్రమమైన మార్గాలు ఎన్నో ఉన్నాయి మాజీ సంస్థానాధీశులకు ఇచ్చే రాజభరణాలను తగ్గించవచ్చు నైజాంకు సంవత్సరానికిచ్చే రు 75 లక్షలను రు 1 లక్షకు తగ్గించ వచ్చు అలాగే సూపర్ టాక్సు, లాభాల పన్నును ధనికులపై పడే ఇతర పన్నులను పెంచమని మేం సూచిస్తున్నాం ఈ ధనికులు త్యాగంచేయగల స్థితిలోనే ఉన్నారు

అలాగే ప్రభుత్వదుబారాను, దుర్వ్యయాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోవచ్చును ప్రభుత్వం నిర్వహిస్తున్న పిడబ్ల్యుడి పనులలో 25 శాతంవరకు ఖర్చును తగ్గించవచ్చునని ప్రభుత్వం ప్రచురిస్తున్న అధికార పత్రికలే అంగీకరిస్తున్నాయి

ఈ దుబారాను అరికడితే శ్రీ మొరార్జీ వేసిన పన్నులకంటే ఎక్కువ ఆదాయమే లభిస్తుంది ఉదాహరణకు ఉన్నతాధికారులకు, మంత్రులకు, గవర్నర్లకు ఇస్తున్న పెద్ద జీతాలనే తీసుకొందాం కరాచీ భారత జాతీయ కాంగ్రెసు మహాసభ దేశంలో ఎంత ఉన్నత పదవిలో ఉన్నవారికికూడా రు 500 కు మించిజీతం వుండకూడదని తీర్మానించింది కాగా నేడు అందుకు భిన్నంగా కాంగ్రెసు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి

ఈ రకమైన దుబారాకు, ఆడంబరాలకు తావు యిస్తున్న ప్రభుత్వం సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని పెంచడం, వారిని త్యాగం చేయమని కోరడం సమంజసంగా లేదు.

దుబారా ఖర్చులను, అనవసరపు వ్యయాన్ని తగ్గించి ప్రభుత్వం ఆదాయాన్ని పొదుపు చేయాలి ధనికులపై పన్నులు పెంచాలి అప్పుడు తగినంతగా వనరులు లభించకపోతే ఏమి చేయాలో ఆలోచిద్దాం

అందుకే కేరళలో అధికారంలోకి వచ్చీరాగానే తమ జీతాలను పెంచుకొన్న ప్రభుత్వానికి ప్రజలను త్యాగం చేయమని అడగడానికి అధికారం లేదని కేరళ బార్ అసోసియేషన్ ప్రతినిధ్యం వహించే పత్రిక వ్రాసింది

మా పార్టీ అధికారంలో వుండగా చట్టం రు 500 జీతాన్ని అనుమతించి నప్పటికీ మేము నెలకు రు 250 లు మాత్రమే తీసుకొనేవారం. కాని ప్రస్తుత మంత్రివర్గం చట్టాన్ని సవరించి మంత్రులజీతం రు 800కు పెంచింది

ఆ కేరళ పత్రిక వ్రాసిన విషయం కేంద్రప్రభుత్వానికి గూడా వర్తిస్తుంది పన్నులను పెంచేముందు, ప్రభుత్వ దుబారాను తగ్గించాలనీ, కరాచీ కాంగ్రెసు తీర్మానానుసారం అత్యధిక జీతాన్ని రు 500 గా నిర్ణయించాలనీ శ్రీ మొరార్జీకి మనం చెప్పాలి

అధిక పన్నులను మేము సహించబోమని అన్ని పక్షాలకు చెందినప్రజలు అధికాధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులను హెచ్చరిస్తారవడంలో తాకు సందేహంలేదు

ప్రభుత్వ విధానం లోపభూయిష్టంగా ఉందని అత్యధికంగా కాంగ్రెస్ వాదులు కూడా గ్రహిస్తారని నేను విశ్వసిస్తున్నాను

అన్ని పక్షాలకు, ప్రజా సంఘాలకు చెందినవారు ఐక్య మహోద్యమాన్ని నిర్మించి ప్రభుత్వం తన విధానాలను మార్చుకోనేటట్లు చేస్తారని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ నంబూద్రిపాద్ తమ ప్రసంగాన్ని ముగించారు

పి సి జోషి ప్రసంగం

అనంతరం శ్రీ పి సి జోషీ ప్రసంగిస్తూ, కమ్యూనిస్టుపార్టీపై ఆంధ్ర ప్రజలు చూపిస్తున్న ప్రేమ అపారమనీ, మీ ప్రియతమ పుత్రుణ్ని, పుత్రికల్ని ప్రజాసేవ చేయటానికి పార్టీలోకి పంపించి ఎంతో త్యాగం చేశారనీ చెప్పారు విశాలాంధ్ర సాధించటానికి ఆంధ్రపార్టీ ఎంతో కృషి చేసిందనీ, ఇకముందుకూడా కార్మికుల, రైతుల సమస్యలను తీసుకొని, కష్టాల్లో తోడుగా పార్టీ నిలబడుతుందని హామీ యిస్తోందని చెప్పి తమ ప్రసంగం ముగించారు

తర్వాత శ్రీ బి టి రణదివె ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యంకొరకు, సోషలిజం స్థాపించటానికి, సామాన్య మానవుని అభివృద్ధికొరకు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని హామీయిచ్చారు

పిదప శ్రీ జ్యోతిబాసు ప్రసంగిస్తూ, ప్రజల కోర్కెలను ప్రతిబింబించని ప్రభుత్వందేశంలో ఉందనీ, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టటానికి, ప్రజాస్వామ్య శక్తులన్నీ కలసి కృషి చేయాలనికోరారు పార్టీ మహాసభ జయప్రదం కావటానికి తోడ్పడిన వారికి ధన్యవాదాలు అర్పించారు సామాన్యప్రజల ఆశయ సాధనకు గట్టిగా పార్టీ కృషి చేస్తుందని హామీ యిచ్చారు

సుందరయ్యగారి ప్రసంగం

అనంతరం అధ్యక్షులు శ్రీ సుందరయ్యగారు ప్రసంగిస్తూ దేశంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందనీ, పదివేలు ఖర్చుపెట్టి సాధ్య పరిష్కారం కాలేదనీ, యిప్పటి కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవలన నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదన్నారు దేశాభివృద్ధికి భూసంస్కరణలు ప్రధానమనీ, కాని కాంగ్రెస్ ప్రభుత్వాలు భూసంస్కరణ చట్టాల పేరుతో భూమిని పేదప్రజలకు పంచకుండా భూస్వాములకు లాభదాయకంగా ఉండే విధంగా చట్టాలు చేసినదని విమర్శించారు హరిజనుడు ముఖ్యమంత్రియైనా, ప్రభుత్వబంజరు భూములనైనా కనీసం హరిజనులకు పంచలేదనీ, పైగా ఎంతోకాలంనుండి సాగుచేసుకుంటున్నవారిని ఆభూములనుండి వెళ్ళగొట్టుతున్నారనీ తెలియజేశారు హరిజనుల ఇండ్ల సమస్యలపై మాట్లాడుతూ, కేవలం హరిజనులకు ఇండ్లు కట్టించి యిచ్చినా, యిప్పటి విధానం ప్రకారం వందసంవత్సరాలు పడుతుందనీ సోదాహరణంగా చెప్పారు ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా, భూమిపై అనేక పేరులతో పన్నులు పెంచుతున్నందుకు విమర్శించారు

జమీందారులకు, నైజాం నవాబులకు ప్రతి సంవత్సరం కోట్లకొలది రూపాయలు భరణం యిస్తూ, కాంగ్రెసు కంగా వాయిదా వేయమన్నా వేసుకొనుచున్న ప్రభుత్వ చర్యలను నిరసించారు విద్య, వైద్యరంగాలలో కూడా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ప్రజల సమస్యలను తీర్చక పోగా, అవినీతి, బంధుప్రీతి, నిత్య పరిపాలనలో జోక్యం చేసుకోవటం ఎక్కువైందనీ, చివరకు న్యాయస్థానాల తీర్పులనుసైతం ఖాతరు చేయకుండా, పదవులకు అంటిపెట్టుకొని ఉన్న ఉదంతాన్నీ, ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్‌ను నియమించటంలో జరిగిన కుంభకోణాన్ని వివరించారు ఇటువంటి అసమర్థ ప్రభుత్వం ఇంకా ఎక్కువకాలం అధికారంలో ఉండే అర్హత లేదనీ, దీనిని తొలగించటానికి అంతా పూనుకోవాలని ఉద్